కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 8096660656



సంపుటి :02, సంచిక : 359 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఏప్రిల్ 07, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## భద్రాచలంలో సీతారాముల కళ్యాణం..

### పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు



**భద్రాచలం, 6(తెలుగు - వెలుగు):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారా ముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కల్యాణోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. తన సతీమణి గీతతో కలిసి స్వామివారికి రాష్ట్రప్రభుత్వం తరఫున సిఎం రేవంత్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యాణ వేడుకలో సీఎం రేవంత్ దంపతులతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, పలువురు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సీతారాముల కల్యాణ వేడుకను తిలకించేందుకు ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగుతోంది.

## ఏ పార్టీకి మద్దతు తెలపం: పొన్నం



**హైదరాబాద్, 6(తెలుగు - వెలుగు):** బిజెపి, బిఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే.. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పోటీలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలపై పొన్నం స్పందించారు. బిజెపి, బిఆర్ ఎస్ ఒప్పందంలో భాగంగానే బిజెపి నామినేషన్ జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము తటస్థమని ఏ పార్టీకి మద్దతు తెలపమని చెప్పారు. తమకు బలం లేకపోవడం

వివరాలు 2లో

### దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్

## రైల్వే బ్రిడ్జ్ ప్రారంభం

**చెన్నై, 6(తెలుగు - వెలుగు):** దేశంలోనే తొలి వర్టికల్ రైల్వే లిఫ్ట్ బ్రిడ్జ్‌ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. తమిళనాడులోని రామనాథపురంలో రూ.535 కోట్లతో దీనిని నిర్మించారు. పంబన్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ వంతెనను ప్రధాని జాతికి అంకితం చేశారు. సముద్రమట్టానికి 22 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ వంతెన పొడవు 2.2 కిలోమీటర్లు. ఈ వంతెన కింద ఓడల రాకపోకలు జరిగే విధంగా వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. 2019 మార్చి 1న మోడీ ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయగా.. 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ పనులు చేపట్టి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసింది.భారీ పడవలు వెళ్లడానికి వంతెనలోని 73 మీటర్ల పొడవు, 660 టన్నుల బరువున్న భాగం 17 మీటర్ల ఎత్తుకు లేవటం దీని ప్రత్యేకత. దీంతో పాటు రామేశ్వరం-తాంబారం మధ్య నడిచే ప్రత్యేక రైలును, అదే విధంగా వంతెన కిందగా వెళ్లే కోస్ట్ గార్డ్ నౌకను మోడీ ప్రారంభించారు. కొత్త రైలులో విద్యార్థులు, ఇతర ప్రయాణికులు సందడి చేశారు.



### వక్ఫ్ చట్టంలో మార్పులకు

## రాష్ట్రపతి ఆమోదం

● స్వాతంత్ర్యం పూర్వపు ముసల్మాన్ వక్ఫ్ చట్టం రద్దు



**న్యూఢిల్లీ, 6(తెలుగు - వెలుగు):** పార్లమెంట్ ఉభయ సభల్లో వాడిగా వేడిగా చర్చ అనంతరం ఇంతకు ముందు పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోద ముద్ర వేశారు. ముర్ము ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు 2025ను కూడా ఆమోదించారు. 'పార్లమెంట్ ఆమోదించిన ఈ దిగువ చట్టానికి శనివారం (5న) రాష్ట్రపతి అంగీకారం లభించింది. ఇందు మూలంగా సాధారణ సమాచారం కోసం ప్రచురించడమైంది: ది వక్ఫ్ (సవరణ) చట్టం 2025' అని ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌లో తెలియజేసింది. 13 గంటలకు పైగా చర్చ అనంతరం రాజ్యసభ వివాదాస్పద శాసనానికి

వివరాలు 2లో



## పార్టీలో గుర్తింపు కోసం బండి ఆరాటపడుతున్నారు: మహేశ్‌కుమార్

**హైదరాబాద్, 6(తెలుగు - వెలుగు):** కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో సన్నబియ్యం ఇస్తే.. మరి దేశమంతా ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీలో గుర్తింపు కోసం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బండి ఆరాటపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి బండి

వివరాలు 2లో

### కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా

## కాపాడుకుందాం

● విద్యార్థులకు, పర్యావరణ ప్రేమికులకు,ప్రజలకు కెటిఆర్ బహిరంగ లేఖ ● హెచ్‌సియు విద్యార్థుల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం అపవాదులు ● విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర ● యూనివర్సిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ చేస్తున్న కుట్రలపై మండిపాటు ● నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయి ● కంచె గచ్చిబౌలి కోసం కదిలి వచ్చిన విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కెటిఆర్ ధన్యవాదాలు



**హైదరాబాద్, 6(తెలుగు - వెలుగు):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్నదని ఆరోపించారు. హెచ్‌సియు విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతం అని కొనియాడారు. పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కెటిఆర్

వివరాలు 2లో

### రైతులపై ప్రేమతో పనిచేయాలి..

## పగతో కాదు: హరీష్ రావు

**హైదరాబాద్, 6(తెలుగు - వెలుగు):** కాళేశ్వరంను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ఉత్తర తెలంగాణకు అద్భుతమైన ప్రాజెక్టు అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రాజెక్ట్‌ల్లో నీళ్లున్నా, ఉద్దేశ పూర్వకంగానే విడుదల చేయలేదని హరీష్ రావు చెప్పారు. రైతులే స్వచ్ఛందంగా కాల్వలు తవ్వుకొని నీళ్లు తీసుకుపోతున్నారని తెలియజేశారు. రైతులపై ప్రేమతో పనిచేయాలి.. పగతో కాదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక కాలువల భూసేకరణకు రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. భూసేకరణకు రూ. 20 కోట్లు విడుదల చేయాలని.. ఆయకట్టు పెరుగుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.





## ఊపందుకోనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధిక కేటాయింపులు
- రూ.12,571 కోట్లను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక
- ఎంపిక ప్రక్రియను ముమ్మరం చేసిన అధికారులు
- ఈనెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్, 6(తెలుగు - వెలుగు):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఊపందుకోనుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్లకు పెద్దపీట వేసి ఈ పథకానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చింది. కాంగ్రెస్ పేర్కొన్న ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇళ్లను ఎక్కువగా నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో కొత్త ఇళ్లను నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వ హయాంలో వివిధ దశల్లో నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్లను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో

వివరాలు 2లో



## పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలి: చంద్రబాబు

**అమరావతి: 6(తెలుగు - వెలుగు):** పాలనతో ప్రజాస్వామ్య ప్రాధాన్య తను ఆనాడే రాముడు తెలిపారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించిందని చెప్పారు. పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలని తన పాలనతో

వివరాలు 2లో

## వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదు



2లో

## వక్ఫ్ చట్టంలో మార్పులకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సమ్మతి తెలిపిన అనంతరం బిల్లును పార్లమెంట్ శుక్రవారం తెల్లవారు జామున ఆమోదించిన విషయం విదితమే.బిల్లుపై చర్చలో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవి బిల్లును 'ముస్లిం వ్యతిరేకం'గాను, 'రాజ్యాంగ విరుద్ధం'గాను అభివర్ణించాయి. కాగా, ప్రభుత్వం ఈ 'చరిత్రాత్మక సంస్కరణ' మైనారిటీ సమాజా నికి ప్రయోజనం కలిగిస్తుందని స్పష్టం చేసింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది వోటు వేయగా, బిల్లుకు సభ ఆమోదం లభించింది. బిల్లును లోక్‌సభ గురువారం తెల్లవారు జామున ఆమోదించింది. సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది వోటు వేశారు. కాగా, రాజ్యసభ తన సమ్మతి తెలియజేయడంతో పార్లమెంట్ ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లును ఆమోదించింది. లోక్‌సభ ఇదివరకే బిల్లుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తరువాత ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 రద్దు అయింది.

## పార్టీలో గుర్తింపు కోసం బండి ఆరాటపడుతున్నారు: మహేశ్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్‌కి కనిపించడం లేదా అని అడిగారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు ఉండటం వల్లే బిసి రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని అన్నారు. హెచ్‌సియూ అంశాన్ని రాజకీయ అవసరాల కోసం మాట్లాడటం సరైంది కాదని స్పష్టం చేశారు. బండి సంజయ్‌కి రోజురోజుకీ అభద్రత భావం పెరిగిపోతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే.. సహించేది లేదని హెచ్చరించారు.

## ఏ పార్టీకి మద్దతు తెలపం: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

వల్లే బరిలో నిలవలేదని పొన్నం తెలియజేశారు. బలం లేని చోట బిజెపి ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లోనూ బిజెపికి బిఆర్‌ఎస్ సహకరించిందని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిఆర్‌ఎస్ నేతకు బినామీగా వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం విమర్శించారు.

## పాలకుడు ఆదర్శనీయుడిగా ఉండాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

రుజువు చేసుకున్నారని చంద్రబాబు తెలియజేశారు. సిఎంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సకల ప్రాణికోటికి హితవు కలిగించే సాధుమూర్తి శ్రీరాముడు అని పవన్ అన్నారు. ఒక నాయకుడు ఎంత నిబద్ధతతో పాటించాలో రాముడి నుంచి గ్రహించాలని, కలియుగంలోనూ రామ నామం వాడవాడలా మార్మోగుతోందని వెల్లడించారు.దుష్ట పాలనకు ప్రజలు ధర్మబద్ధంగా చరమగీతం పాడారని చెప్పారు. రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నానని, రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని పవన్ పేర్కొన్నారు. ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడని, పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని లోకేష్ తెలిపారు. ధర్మమార్గంలో నడిచిన వారికి శ్రీరాముడు తోడుగా ఉంటాడని, శ్రీరామనవమి అందరికీ సుఖసంతోషాలు అందించాలని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## సాగర్‌పై సీఆర్‌పీఎఫ్ బలగాల ఉపసంహరణ!

**నందికొండ, ఏప్రిల్ 6(తెలుగు - వెలుగు):** నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌పై విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాల ఉపసంహరణకు ఉన్నతాధికారులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌ఎస్పీ అధికారులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ఒక రోజు ముందు వరకు నాగార్జునసాగర్ డ్యామ్‌పై విధులను ఎస్పీఎఫ్ బలగాలు చేపట్టాయి. ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడి పోలీసులతో డ్యాం 13వ గేట్ వరకు తమ స్వాధీనంలోకి తీసుకుంది.రెండు రాష్ట్రాల మధ్య అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్యామ్‌పై ఎస్పీఎఫ్ బలగాలను తొలగించి, సీఆర్‌పీఎఫ్ బలగాలను కేంద్రం ఏర్పాటు చేసింది. 15 నెలలుగా సీఆర్‌పీఎఫ్ బలగాలు రెండుగా విడిపోయి 13 గేట్ వరకు తెలగాణవైపు ఒక బృందం, 13వ గేట్ నుంచి ఆంధ్రా వైపు మరొక బృందం విధులు నిర్వహిస్తున్నాయి. పూర్తిస్థాయిలో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేకపోవడంతో వేచిచూస్తున్నట్టు ఎన్‌ఎస్పీ అధికారులు తెలిపారు.



# కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నదని పేర్కొన్నారు.నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు.400 ఎకరాల పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 734 జాతుల మొక్కలు, 220 పక్షులు, 15 సరీసృపాలు, 10 క్షీరదాల ఆవాసం నాశనం కాకుండా ఆపుదాం అని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.**పోరాటం ఇంకా మిగిలే ఉంది.. అందరూ కలిసి రావాలి...** రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను కెటిఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిందని అన్నారు. విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని అన్నారు. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.**విద్యార్థులకు బిఆర్‌ఎస్ అండగా ఉంటుంది...** ఇప్పటికే తమ పార్టీ తరపున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించామని కెటిఆర్ తెలిపారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బిఆర్‌ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కెటిఆర్ పిలుపునిచ్చారు.


# ఊపందుకోనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.12,571 కోట్లను కేటాయించింది.లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పనుంది. మొదటి విడతలో ఇళ్లు మంజూరు కానీ వారి కోసం మరో జాబితా తయారు చేస్తోంది. రెండో విడతలో 30 వేల మందికి ఇళ్లు ఇవ్వనుండగా వారి జాబితాను ఈ నెలాఖరులోగా విడుదల చేయనుంది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12,571 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.8,424.06 కోట్లను కేటాయించగా ఈసారి ఆ నిధులను రూ.4,147 కోట్లకు పెంచింది. ఏటా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున కేటాయిస్తోంది. కానీ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం చూస్తే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏటా రూ.22,500 కోట్లు అవసరమవుతాయి. ఇందులో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను కేటాయించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేల రూపాయలను అందిస్తోంది. కేంద్ర వాటాగా రాష్ట్రానికి మరో రూ.1000 కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 80.54 లక్షల దరఖాస్తులు రాగా అధికారులు వాటిని ఇందిరమ్మ ఇళ్ల యాప్‌తో సర్వే జరిపి ఎల్- 1,2,3 విభాగాలుగా వర్గీకరించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై దృష్టి : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి 72 వేల లబ్ధిదారులతో జాబితాను రూపొందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామాన్ని వదిలేసి మిగతా గ్రామాల నుంచి ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాయి. పలు నియోజకవర్గాల్లో సంబంధిత జాబితాలు ఎమ్మెల్యేల చేతికి వెళ్లాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటూ, మొత్తంగా రెండు విడతల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా రూపొదించారు. దాన్ని ఈ నెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అప్పటిలోగా కనీసం పునాది, పిల్లర్ల వరకు నిర్మాణాలు పూర్తి చేయనున్నారు.అలాగే లబ్ధిదారుల ఖాతాలో సంబంధిత సొమ్ము జమచేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. అందుకు అనుగుణంగా అధికారులు కూడా ఆ ప్రక్రియను వేగవంతం చేశారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున 72 వేల మంది లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో చాలా మంది అనర్హులు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో 72 వేల మందికి గాను 42 వేల మందికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాలను ప్రభుత్వం జారీ చేసినట్లు సమాచారం. మిగతా 30 వేల మంది లబ్ధిదారులపై మళ్లీ విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో జల్లెడ పట్టాలని జిల్లా అధికారులకు గృహ నిర్మాణశాఖ నుంచి ఆదేశాలు వెళ్లాయి. ఇటీవల జరిగిన సమావేశంలోనూ ఈ మేరకు గృహ నిర్మాణశాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకం చేసి ఆ విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే : నిరుపేదలకు ఆవాస సదుపాయం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ' పేరిట ఇళ్లు నిర్మించనున్న విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ఇంటింటి సర్వే నిర్వహిస్తోంది. పథకం లబ్ధిదారులు అందుబాటులో ఉన్న స్థలంలోనే రూ.5 లక్షలతో అందంగా ఎలా ఇంటిని కట్టుకోవాలో అధికారులు సుదీర్ఘ కసరత్తు చేశారు. ఇందుకు సంబంధించి 2 నమూనాలు రూపొందించారు. ఆయా నమూనాల్లో ఇళ్లను నిర్మించుకునేందుకు వీలుగా లబ్ధిదారులకు అవగాహన కోసం అక్కడక్కడ ఓ మోడల్ గృహం నిర్మించారు. ఈ పద్ధతుల్లో ఇంటి పనులు చేపడితే రూ.5 లక్షలతోనే పూర్తి చేయొచ్చునని అధికారులు చెబుతున్నారు. మోడల్ నిర్మాణాల కోసం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా స్థలాలను ఇప్పటికే ఎంపిక చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వీటిని నిర్మించాల్సి ఉండగా స్థలాభావం వల్ల కొన్ని చోట్ల తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా : జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగే అవకాశం ఉండడంతో ఈ ఎన్నికల లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మొదటి విడతలో ఎంపిక చేసిన గ్రామాలను కాకుండా మిగతా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు జాబితాలు అందాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సలహాలు కూడా తీసుకుంటున్నారు. మొత్తం రెండు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితా తయారు చేస్తున్నారు. తుది జాబితాను ఈ నెలాఖరులోగా ప్రకటించనున్నట్లు తెలిసింది.

# వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(తెలుగు - వెలుగు):** వక్ఫ్ బోర్డులపై ఆధిపత్యాన్ని కేంద్రం కోరుకోవడం లేదని, కానీ అవి చట్టానికి లోబడి పని చేసేలా చూడాలని అనుకుంటున్నదని, దాని వల్ల వాటి ఆస్తులను ముస్లిం సమాజం విద్య, ఆరోగ్య సేవలు, ఉపాధి కల్పన ప్రోత్సా హానికి ఉపయోగపడతాయని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆదివారం స్పష్టం చేశారు. బిజెపి 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ, తుర్కియే, పలు ఇతర ముస్లిం దేశాల్లోని ప్రభుత్వాలు వక్ఫ్ ఆస్తులను తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాయని చెప్పారు. 'వాటిని (వక్ఫ్ బోర్డులను) నిర్వహిస్తున్నవారిని నిబంధనల ప్రకారం వ్యవహరించాలని మాత్రమే మేము కోరుతున్నాం.మీరు నిబంధనల ప్రకారం ఆ పని చేయవలసి ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'మేము వక్ఫ్ బోర్డు కట్టడిని కోరుకోవడం లేదు. వాటి నిర్వాహకులు చట్టం పరిధిలో పని చేసి, నిర్ధారిత నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూడడం మా లక్ష్యం. వక్ఫ్ ఆస్తులు, నిధులను విద్యను ప్రోత్సహించడానికి, ముస్లిం సమాజం ఆరోగ్య సేవలు, ఉద్యోగావకాశాలు కల్పించడానికి అంకితం చేయాలి' అని బిజెపి అధ్యక్షుడు తెలియజేశారు. ప్రసంగానికి ముందు నడ్డా బిజెపి ప్రధాన కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిలు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా సహా పలువురు పార్టీ నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. 1951లో భారతీయ జన సంఘ్‌తో బిజెపి రాజకీయ ప్రస్థానాన్ని నడ్డా గుర్తు చేస్తూ, అది ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ అయిందని, ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, కాంగ్రెస్ వలె కాకుండా తన సైద్ధాంతిక పునాది నుంచి పార్టీ ఎన్నడూ మళ్లలేదని, 'సైద్ధాంతికంగా బలహీనం' అయిన కారణంగా కాంగ్రెస్ కాలక్రమేణా క్షీణిస్తోందని వివరించారు.'ఇప్పుడు మాకు లోక్‌సభలో 240 మంది సభ్యులు ఉన్నారు, రాజ్యసభలో 98 మందికి పైగా సభ్యులు ఉన్నారు, దేశవ్యాప్తంగా 1600 మందికి పైగా ఎంఎల్‌ఎలు ఉన్నారు. మేము ఇప్పుడే మా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముగించాం, బిజెపి సభ్యుల సంఖ్య 13.5 కోట్లు దాటింది. మాకు దేశంలో పది లక్షల మందికి పైగా క్రియాశీలక పార్టీ కార్యకర్తలు ఉన్నారు' అని నడ్డా తెలియజేశారు. 'శాస్త్రీయ వృద్ధి'ని చూసిన ఏకైక రాజకీయ పార్టీ బిజెపి అని ఆయన చెప్పారు. 'సంస్థ విస్తరణ, ఎన్నికల్లో విజయం ఒక కళ, ఒకసైన్స్' అని ఆయన పేర్కొన్నారు. 'మా ప్రత్యర్థులు పార్లమెంట్‌లో మమ్మల్ని అవహేళన చేస్తున్నప్పటికీ మాది ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అని కూడా వారు చెబుతుంటారు. తుదకు మా ప్రత్యర్థులు మా బలాన్ని గుర్తిస్తున్నారు' అని నడ్డా తెలిపారు. బిజెపి ఎల్లప్పుడూ దేశమే ముందు అనే విధానాన్ని పాటించిందని, భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని, చరిత్రను ప్రోత్సహించేందుకు కృషి చేసిందని, పార్టీ హయాంలో అయోధ్యలో 'అద్భుతమైన' రామాలయ నిర్మాణం జరిగిందని నడ్డా తెలియజేశారు. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ సారథ్యంలోని



కాంగ్రెస్ షా బానో కేసులో ముస్లిం సమాజంలోని కొన్ని వర్గాల నుంచి ఒత్తిడికి 'లొంగి' సంతుష్టి రాజకీయాలు చేసిందని ఆయన విమర్శించారు. 'ముస్లిం మహిళల సముద్ధరణకు సుప్రీం కోర్టు పిలుపు ఇచ్చినప్పటికీ కచ్చితమైన చర్య తీసుకునే ధైర్యం ఎవ్వరికీ లేకపోయింది' అని ఆయన ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి, ముస్లిం మహిళలకు విముక్తి కలిగించిందని ఆయన తెలిపారు. పాకిస్తాన్‌లో 'మతపరమైన వేధింపులు' ఎదుర్కొన్న తరువాత భారత్‌కు వచ్చిన వారికి మోడీ ప్రభుత్వం పౌరసత్వ హక్కులు కూడా ప్రసాదించిందని బిజెపి అధ్యక్షుడు వెల్లడించారు. 'వలసవాద మనస్తత్వం నుంచి బయటకు వస్తామని మేము చెప్పాం. రాజ్‌పథ్ ఇప్పుడు కర్తవ్య పథ్ అయింది. (ఇండియా గేట్ సమీపంలో) సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ప్రతిష్ఠాపన కూడా జరిగింది' అని నడ్డా తెలియజేశారు.

# 131 రోజుల తర్వాత.. నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్

**చండీగఢ్,ఏప్రిల్ 6(తెలుగు - వెలుగు):** పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి.ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు.మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజ లకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



# ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణం





**తెలుగు వెలుగు,ఏర్గట్ల:** మండల కేంద్రంలో నీ.. నిజామాబాద్ జిల్లా తాళ్ళరాంపూర్ గ్రామములో ఆదివారంరోజునా సీతారామాలయంగుడిలో గ్రామాభివృద్ధికమిటి ప్రజలు ఆధ్వర్యంలో శ్రీరామనవమి రోజునా సీతారాములకళ్యాణం ఘనంగా నిర్వహించారు. పురోహితులు నంబీ శ్యామ్, వాసు, దోమకొండ విష్ణు శర్మ మరియు సతీమణి అనురాధ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలు, చుట్టుప్రక్కల గ్రామాల వారు కళ్యాణం తిలకించే తందుకు అధిక సంఖ్యలో రావడం జరిగింది.స్వామి కళ్యాణం తర్వాత కట్నకానుకలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వివేకానంద నగర్ డివిజన్లో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణోత్సవం...

**- ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శే లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో శ్రీరామ నవమి సందర్భంగా వివేకానంద నగర్ కాలనీ లోని పలు దేవాలయాల్లో శ్రీ సీత రాముల వారి కళ్యాణ మహోత్సవ కన్నుల పండుగ జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు రోజా దేవితో పాటు మాజీ కార్పొరేటర్ రంగారావును ఘనంగా సన్మానించారు.

# కూకట్పల్లిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత గొట్టిముక్కల...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీ రామ నవమి సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్ సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ ,పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్ ల లోని మందిరాలలో నిర్వహించిన శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు జివిఆర్ ను ఘనంగా సత్కరించారు.

# కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ వినాయక దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ లోని నాలుగో ఫేస్ లో గల వినాయక దేవాలయం లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ ఉత్సవములో కెపిహెచ్బి కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము జరిగిన అన్నదాన కార్యక్రమం లో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్యఅతిథిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శేఖర రెడ్డి, కోదండ రామయ్య, అడుసుమల్లి, కల్యాన్ వర్మ, బాలు, భవాని, లత, వెంకట రామయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణోత్సవం...

**● కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు... ● వేడుకలకు హాజరైన ప్రముఖులు...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి పాత గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుండే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి బారులు తీసిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కళ్యాణోత్సవానికి సంబంధించిన పట్టు వస్త్రాలను స్వామివార్లకు సమర్పించారు. సీతారాముల కళ్యాణం ఉత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కురుమయ్యగారి కొండలరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఏసిపి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం...

**● అభిజిత్ లగ్నంలో సీతారాముడికి లగ్గం ● కళ్యాణ ఘట్టాలను తిలకించి పులకించిన భక్తజనం ● జీళ్ళచెరువులో ఘనంగా శ్రీవారి కళ్యాణం.. ● భారీగా తరలివచ్చిన భక్తజనం.. ● పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు**



**కూసుమంచి, ఏప్రిల్ 6:** సీతారాముడి కల్యాణం వైభోపేతంగా జరిగింది.. వేలాది మంది భక్తుల కనులారా తిలకిస్తుండగా జగదభి రాముడి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.. అభిజిత్ లగ్నం, ముల్లోకాల సుముహూర్తంన సీతారాముడి పరిణయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కల్యాణ మండపం వద్ద సీతారాములోరి కల్యాణంను అర్చకులు ఘనంగా జరిపించారు. దేవాలయ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి-సత్యనారాయణ, పాలకమండలి, దేవదాయశాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలోను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక చూసేందుకు మండలంలో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. దీంతో జీళ్ళచెరువు గ్రామంలోని రాములోరి కల్యాణ మండపం భక్తజన సందోహంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా సాగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సివిల్ జడ్జి కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. కూసుమంచిలోని రామాలయం ఆలయంలో ఆదివారం భక్తుల జయ జయ ధ్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత ఆరాధ్య దైవమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనులారా చూసేందుకు కూసుమంచి రామాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రధాన ఆలయం నుంచి సీతారాములతో పాటు లక్ష్మణుడు పల్లకిలో కళ్యాణ మండపానికి బయలుదేరగా భక్తుల కోలాటాలు భజనలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి చేర్చారు.



# మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**● శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి....**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏ ఎం సి మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ,చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూకట్పల్లి శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాధవరం రంగారావు దంపతులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీరామ నవమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఏసిపి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ తులసి రావులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అయినా నివాసంలో ఘనంగా జరిగాయి .కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మునుముందు సాగాలని గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించాలని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి ,కుక్కల రమేష్, కుక్కల రాజు, శివ చౌదరి గోవిందు, అస్లాం, రమణ ,మద్దురి రాము, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయం... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సకల గుణాభి రాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శ ప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు .శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది అన్నారు. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## బండలగూడలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**పటాన్చెరు:** బండలగూడలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం పటాన్చెరు శ్రీరామనవమి పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండల గూడ శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఇస్నాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కాట సుధా





**పటాన్చెరు:** శ్రీరామ నవమి సందర్భంగా పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం మరియు రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "శ్రీరాముని జీవితం ధర్మానికి, న్యాయానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. రామ నవమి వంటి పవిత్ర పర్వదినాలు భక్తుల మనస్సులో భగవంతుడి విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయి. సమాజంలో మానవతా విలువలు పెరిగేలా ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు దోహదపడతాయి" అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...

**- సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు దేవాలయాల్లో శ్రీ శీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎర్రబెల్లి సతీష్ రావును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సమస్త లోకానికి శ్రీరాముడే ప్రేరణ... జగదభిరాముని జీవితం ఆదర్శప్రాయం...

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు..**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సమస్త లోకానికి శ్రీరాముడే ప్రేరణ అని పితృ వాక్య పరిపాలకుడైన శ్రీ రాముని జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ప్రాంతాల్లో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కూకట్పల్లిలోని శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పితృవాక్య పరిపాలకుడిగా, రామరాజ్య స్థాపకుడిగా, ఆదర్శ పాలకుడిగా ప్రజల్లో మన్ననలు పొందిన శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయుడని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాల తో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## శ్రీ రామ నవమి ఉత్సవాలలో ఎడ్ల రమేష్





**పటాన్చెరు:** శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ సాయి భగవాన్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లారెడ్డి కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీ రాఘవేంద్ర కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, హరివిల్లు కాలనీ, బీరంగూడ, నర్రగూడ, అమీన్పూర్, రామచంద్రాపురం, షంబిపూర్, మరియు పలు కాలనీ లలో పలు గ్రామాలలో... ఘనంగా స్వామివారి కల్యాణోత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన శ్రీ ఎడ్ల రమేష్ గారు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు,ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం సందర్భం గా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, పుణ్య దంప తులైన సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోష ంగా వెల్లి విరియాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.







## హరిహర క్షేత్రంలో సీతారామ కళ్యాణ మహోత్సవం





శ్రీరామనవమి సందర్భంగా భారత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని వేలాదిగా విచ్చేసిన భక్తుల మధ్య అత్యంత వైభవంగా మేళ తాళాలతో , వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అంగరంగ నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు మరియు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం గారు, EO సతీష్ గారు సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి గారు మాట్లాడుతూ శ్రీరాముడు ఒక హిందువులకే కాదు సమస్త మానవాళికి దేవుడు అని సమస్త మానవాళి ఆచరించ వలసిన ధర్మం శ్రీరాముడు , అని సమస్త మానవాళి నడువలసిన మార్గం శ్రీరాముడే అని ఎంత భావోద్వేగంతో చెప్పారు, ఈశ్వరుడే మానవులను తరింప చేయడానికి మన పై దయతోగర్భవాసం చేసి మానవుడిగా జన్మించి ధర్మ నిర్మాణం చేశారని అన్నారు. సీతారామచంద్ర స్వామి వారి కృపతో అందరూ వర్ధిల్లాలి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మూర్తి , వెంకటేష్ యాదవ్, సంతోష్ , లక్ష్మీనారాయణ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు

## రామచంద్రారెడ్డి నగర్ శివాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవం







ఈరోజు శ్రీరామనవమి సందర్భం గా రామచంద్రారెడ్డి నగర్ శివాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు.అంతకు ముందు కార్పొరేటర్ గారి నివాసం నుంచి సీతారాముల వారిని ఊరేగింపు గా బయలు దేరడం జరిగింది. అనంతరం భారతి నగర్ డివిజన్ లో గల బొంబాయి కాలనీ రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం,మ్యాక్ సొసైటీ,బృందావన్ కాలనీ, ఎం.ఐ.జి కాలనీలో వివేకానంద గ్రౌండ్,రామాలయం, శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు.అలాగే రామచంద్రాపురం డివిజన్ లో కాచిరెడ్డి పల్లి ఫంక్షన్ హాల్ ,ఓల్డ్ రామచంద్రపురం,అశోక్ నగర్,అవతార్ అపార్ట్మెంట్,మయూరి నగర్,కాకతీయ నగర్ మరియు జయలక్ష్మి నగర్, పటాన్చేరు డివిజన్ లో రాములు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బొల్లారం పేద ప్రజలకు ఉచిత నీరు సరఫరా చేస్తున్న పుల్లగూరల జైపాల్ రెడ్డి ఫౌండేషన్





**బొల్లారం:** వేసవికాలం వల్ల వచ్చే మంచినీటి కొడతా వల్ల బొల్లారం కాలనీలలోని నీళ్లు రాకపోవడం గత పాలకుల నిర్లక్ష్యమని జైపాల్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరేంద్రసింహారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బొల్లారంలోని పలు కాలనీలో నివసిస్తున్న బొల్లారం ప్రజలు తన దగ్గరికి వచ్చి నీళ్ల సమస్యపై వివరించడం జరిగింది. ఇది విన్న జైపాల్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరేంద్రసింహారెడ్డి గారు తక్షణమే తన సొంత ఖర్చుతో జైపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు 15000 లీటర్లు బొల్లారం పేద ప్రజలకు నీళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన విధంగా ఈ రోజున మోడల్ కాలనీలోని మరియు శ్రీరామ్ నగర్ కాలనీ మరియు బీరప్ప బస్తిలోని ప్రజలకు ఉచిత లీలు పంపిణీ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం జరిగింది. ఇదే కాకుండా మరి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా ఎటువంటి సమస్య వచ్చినా జైపాల్ రెడ్డి ఫౌండేషన్ తరపున తను అండగా ఉంటానని స్పష్టం చేశారు. మరో ఎత్తున గత 25 సంవత్సరాల నుంచి బొల్లారాని పాలిస్తున్న నాయకులు కనీసం మంచినీటి సౌకర్యాలు తీర్చలేకపోయారు అని వివరించారు.



# సనత్ నగర్‌లో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఏప్రిల్ 6:** శ్రీ రామ నవమి సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు. **బన్సీలాల్ పేట డివిజన్ లో..........** బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల పోల్ బాల్ హనుమాన్ టెంపుల్, ముషీరాబాద్ సర్కిల్ లోని శ్రీ సీతారామచంద్ర ఆలయం లలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకిని మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా ఐ డి హెచ్ కాలనీ, జయ ప్రకాష్ నగర్, డి క్లాస్, అరుణ్ జ్యోతి కాలనీ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజనల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ ఈఓ సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **రాంగోపాల్ పేట డివిజన్ లో.....** రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరా కాలనీలోని జై భజరంగ్ దేవాలయం, బాలాజీ దేవాలయం, విక్టోరియా రాణి గంజ్, లలో నిర్వహించిన శ్రీ సీతారాముల





కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్ కుమార్, ఆంజనేయులు, వెంకట్ బాబు, మహేష్ యాదవ్, గణేష్, అరుణ్ భట్ తదితరులు పాల్గొన్నారు. **బేగంపేట డివిజన్ లో.....** బేగం పేట డివిజన్ లోని కేసరి హనుమాన్ దేవాలయం, భగవంతా పూర్ లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పీజీ రోడ్ లోని కృష్ణా నగర్ కాలనీలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరేందర్ రావు, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **అమీర్ పేట డివిజన్ లో.....** అమీర్ పేట డివిజన్ లోని ధరం కరం రోడ్, గంగు బాయి బస్తీ, %దీ% టైప్ క్వార్టర్స్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ మణి కుమార్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, బాబా తదితరులు పాల్గొన్నారు. **సనత్ నగర్ డివిజన్ లో....** సనత్ నగర్ డివిజన్ లోని సెవెన్ టెంపుల్స్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అదే విధంగా జెక్ కాలనీ, సి టైప్ క్వార్టర్స్, సుందర్ నగర్, ఉదయ్ నగర్ కాలనీ, రవీందర్ నగర్, భగత్ సింగ్ పార్క్ లలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, పియూష్ గుప్తా, భూపాల్ రెడ్డి, జెక్ కాలనీ ప్రతినిధులు సుబ్బరాజు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రేతా యుగంలో శ్రీరాముని జన్మదినం... ఈ యుగంలో నవీనుని జన్మదినం

**● రామాయణంలో శ్రీరాముని తిరుగులేదు... రాజకీయంలో నవీన్ రెడ్డికి ఎదురు లేదు ● శ్రీరామునికి హనుమంతుడు అండ... నవీనునికి ప్రజలే అండదండ ● 14 సంవత్సరాల అరణ్యవాసం తర్వాత శ్రీ రామ పట్టాభిషేకం... 13 మంది ఎమ్మెల్యేలు అడ్డొచ్చిన పోరాడి గెలిచిన నవీనుని విజయం ● ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**షాద్ నగర్,ఏప్రిల్06:** 14 సంవత్సరాల అరణ్యవాసం తర్వాత శ్రీరామ చంద్రమూర్తికి పట్టాభిషేకం జరిగితే, 13 మంది ఎమ్మెల్యేలు ఓడించాలని ఎంత ప్రయత్నం చేసినా, తన జీవితంలో అపజయం అన్నదే లేదని, ప్రజల అండదండలతో విజయకేతనం ఎగురవేసి పోరాట యోధుడిగా భారత రాష్ట్ర సమితి పార్టీలో గుర్తింపు పొందిన, రాజకీయంలో తనకు ఎదురులేదని నిరూపించుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆశీర్వదించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నవీన్ రెడ్డి విజయం తనకెంతో సంతోషాన్నిచ్చిందని, ఇలాగే పార్టీని పటిష్టపరిచి ముందు ముందు రాజకీయాల్లో గొప్పగా ఎదగాలని, ప్రజాభిమానం చూరగొనాలని, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజాభిమానం సంపాదించుకోవాలని అధినేత కెసిఆర్ సూచించారు. శోభావెంకట్రాం రెడ్డిల ముద్దుల కుమారునిగా జన్మించి, రాజకీయ ఆరంగేట్రంలోనే జడ్పిటిసి గా గెలిచి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఎన్నికయి, ఆ తదనంతరం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలిచి విజయకేతనం ఎగురవేసిన ప్రజా నాయకుడు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన జన్మదినం సందర్భంగా ఆ దేవదేవుని ఆశీస్సులతో, శ్రీరామచంద్రుని కరుణ కృప కటాక్ష వీక్షణాలతో సుఖ సంతోషమైన జీవితం గడపాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని, రాజకీయంగా అత్యున్నతమైన పదవులలో వెలుగొందాలని, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కుటుంబంతో మమేకమై, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటూ, పార్టీ కొరకై అహర్నిశలు శ్రమ పడుతూ, పార్టీ పటిష్ఠానికై ప్రజల్లో ఉంటూ, ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న నవతరం యువ నాయకుడు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు.



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**● ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజనం ● యువ నాయకుడు దినేష్ సాగర్ మరియు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం**



**షాద్ నగర్,ఏప్రిల్06:** నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తూ, ఎవరికి ఏ కష్టం వచ్చినా అన్ని తానై ముందుంటూ, రాజకీయంగా అందరినీ కలుపుకుంటూ పోతూ, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా, షాద్నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల వృద్ధాశ్రమంలోని వృద్దులకు బీఆర్ఎస్ యువనాయకుడు దినేష్ సాగర్ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు మరియు బీఆర్ఎస్ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాలలో కెల్లా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో గొప్పదని భావించి, కొంతమందికైనా కడుపునిండా భోజనం పెట్టే అవకాశం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదిన సందర్భంగా తమకు కలిగిందని అభిమానులు సంతోషపడ్డారు. మధ్యాహ్న భోజన కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, జీవితాంతం సుఖసంతోషాలతో ఆనందాలతో గడపాలని, ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ గౌడ్, దినేష్ సాగర్, సుమదిర్, కాటా సుధీర్, మల్లేష్ ,మధుసూదన్ రెడ్డి, డిజె ప్రవీణ్, నాగేష్, ప్రకాష్ , సాయి వరుణ్, అవినాష్, ఉదయ్ గౌడ్, ఇంతియాజ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభాయాత్ర ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** శ్రీరామ నవమి పురస్కరించుకుని ఆదివారం రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో "శ్రీరామ ఉత్సవ సమితి"ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్రను ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి,రాజమహేంద్రవరం సిటీ, రాజానగరం ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్,బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు, ఆర్ ఎస్ ఎస్ సభ్యులు, పెద్ద ఎత్తున హిందువులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కార్యాలయంలో శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవం



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర, అనపర్తి నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివేకానంద నగర్ డివిజన్లో పలు దేవాలయాల్లో పూజలు చేసిన గొట్టెముక్కుల పెద్ద భాస్కరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు శ్రీరామనవమి కళ్యాణం సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో డివిజన్లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ప్రాంతంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో బెల్లం పానకం పంపిణీ

**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** శ్రీరామనవమి సందర్భంగా అనపర్తి మండలం రామవరంలో శ్రీ శ్రీ బాపనమ్మ తల్లి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు,సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి సహకారంతో ఏర్పాటు చేసిన బెల్లం పానకం భక్తులకు పంపిణీ చేశారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపనమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు సబ్బెళ్ళ తిరపారెడ్డి, పడాల సురేష్ రెడ్డి,తమలంపూడి దుర్గారెడ్డి,కోనాల సత్రెడ్డి, కోనాల త్రినాధ రెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి,కార్యదర్శి చింతా ప్రభాకరరెడ్డి,నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టాటా మోటార్స్ షేర్ ఎందుకంత పతనమవుతోందో తెలుసా



**బ్రిటన్ :**బ్రిటన్ కు చెందిన లగ్జరీ కార్ల బ్రాండ్ లలో ఒకటి జాగ్వార్ ల్యాండ్ రోవర్. ఈ విలాసవంతమైన కార్లను అమెరికాకు ఎగుమతి చేయటం తెలిసిందే. కట్ చేస్తే.. తాజాగా అమెరికాకు ఈ కార్ల ఎగుమతిని తాత్కాలికంగా నిలిపేసినట్లుగా చెబుతున్నారు. ఎందుకిలా? అన్నది ఒక ప్రశ్న అయితే.. ఇటీవల కాలంలో టాటా మోటార్స్ సంస్థ షేర్లు పతనం కావటానికి కారణాల్లో ఇది ప్రధాన అంశంగా చెబుతున్నారు.ప్రపంచ దేశాలపై ట్రంప్ విధిస్తున్న ప్రతీకార పన్నును ఎలా అధిగమించాలన్న దానిపై జాగ్వార్ ల్యాండ్ రోవర్ కసరత్తు చేస్తోంది. ఇటీవల మన దేశంలోకి దిగుమతి అయ్యే వాహనాల మీద 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లుగా ప్రకటనల నేపథ్యంలో ల్యాండ్ రోవర్లను మరోసారి ఎగుమతిని తాత్కాలికంగా ఆపేసింది.బ్రిటన్ లో అతి పెద్ద కార్ల తయారీ సంస్థల్లో ఒకటైన జేఎల్ ఆర్ సంస్థ.. బ్రిటన్ లో సుమారు 38 వేల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో చోటు చేసుకునే ప్రభావాన్ని.. ఫలితాల్ని ఎలా మేనేజ్ చేస్తున్నారన్నది అసలు పాయింట్. ట్రంప్ ప్రతీకార సుంకాలతో చోటు చేసుకునే ప్రభావం.. ఒక నెల రోజుల పాటు ఎగుమతుల్ని నిలిపివేయాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు.రానున్న రెండు నెలలకు సరిపడా కార్లను అమెరికాకు ఇప్పటికే సదరు కంపెనీ ఎగుమతి చేసింది. ట్రంప్ ప్రతీకార సుంకాల నేపథ్యంలో జేఎల్ఆర్ మాత్రమే కాదు ఇతర ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు ఏం చేయాలన్న దానిపై కసరత్తులు చేస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ 4.30 లక్షల వాహనాల్ని అమ్మగా.. అందులో నాలుగో వంతు అమెరికాలోనే అమ్ముడయ్యాయి.ఇప్పుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలు టాటా సంస్థపై ప్రభావాన్ని చూపనున్నాయి. ఆ కంపెనీ కార్ల అమ్మకాల మీద ఎఫెక్టు ఖాయం. ఇది నెగిటివ్ గా ఉండే అవకాశం ఉండటంతో టాటామోటార్స్ షేర్లు పతనం అవుతున్నట్లుగా చెబుతున్నారు. ట్రంప్ సుంకాల్ని అధిగమించేందుకు వీలుగా ఏదైనా ప్రణాళికను సిద్ధం చేస్తేనే పరిస్థితుల్లో మార్పులు రావటం ఖాయమంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

# డ్రగ్స్ తో దొరికిన ఐటీ ఉద్యోగి.. అసలు విషయం తెలిస్తే అవాక్కే



**హైదరాబాద్ :**ఎంతో మంది కలలు కనే అమెరికా పౌరసత్వం అతడి సొంతం. చక్కటి ఐటీ ఉద్యోగం. అలాంటోడు చేసిన చెత్త పని గురించి తెలిస్తే అవాక్కు కావటమే కాదు.. సమాజంలో డ్రగ్స్ ఎంత లోతుల్లోకి వెళ్లాయన్న ఆందోళనకు గురి చేస్తుంది. తాజాగా హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు డ్రగ్స్ ను సరఫరా చేసే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ ను తరలించే ఈ ఇద్దరిలో ఒకరి బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే ఆశ్చర్యానికి గురి కావటం ఖాయం.హైదరాబాద్ లోని బేగంపేటకు చెందిన 29 ఏళ్ల తేజస్ కట్ట ఒక ఐటీ కంపెనీలో పని చేస్తుంటాడు. ఇతడి తల్లిదండ్రులు భారతీయులే. ఇతడు పుట్టిన ఏడాదికే ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లిపోవటంతో అక్కడే చదువుకున్నాడు. అమెరికా పౌరసత్వం కూడా వచ్చింది. జాబ్ లో భాగంగా ముంబయికి వచ్చిన అతడు రెండేళ్లు పని చేశాడు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఒక కంపెనీలో జాబ్ రావటంతో బేగంపేటలో ఉంటున్నాడు.ఇతడు డ్రగ్స్ కు అలవాటు పడటంతో.. వాటికి సంబంధించిన వారితో పరిచయాలు పెంచుకున్నాడు. ఇందులో భాగంగా టోలిచౌకికి చెందిన 29 ఏళ్ల సోహైల్ అహ్మద్ తో పరిచయమైంది. ఇద్దరూ డ్రగ్స్ తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతుండేవారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కారులో ముంబయి వెళ్లి.. అక్కడ డ్రగ్స్ కొని హైదరాబాద్ కు తీసుకొచ్చి అమ్మే అలవాటు చేసుకున్నారు.ఎప్పటిలానే కొద్ది రోజుల క్రితం డ్రగ్స్ కొనుగోలు కోసం ముంబయి వెళ్లి..

వస్తున్న వేళలో వీరికి సంబంధించిన సమాచారాన్ని అందుకున్న ఎక్సైజ్ పోలీసులు హైదర్షాకోట్ లోని సన్ సిటీ వద్ద తనిఖీలు చేపట్టి.. తేజస్.. సోహైల్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 32.5 గ్రాముల చెరస్.. 56 గ్రాముల ఎల్ ఎస్ డీ బ్లాట్లు.. 21 గ్రాముల ఓకుష్ గంజాయి.. రూ.లక్ష క్యాష్ ను.. కారును స్వాధీనం చేసుకున్నారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు షాక్.. ట్రంప్ వల్ల కొలువులు గోవిందా

**అమెరికా :**అమెరికా విధించనున్న కొత్త టారిఫ్‌ల కారణంగా భారత ఐటీ పరిశ్రమ రాబోయే రోజుల్లో సవాళ్లను ఎదుర్కోనుంది. ఈ టారిఫ్‌లు ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చు. అమెరికాలోని క్లయింట్లు తమ ఖర్చులను తగ్గించుకునేలా చేయవచ్చు. టారిఫ్‌లు నేరుగా ఐటీ సేవలపై లేనప్పటికీ, తయారీ, లాజిస్టిక్స్, రిటైల్ రంగాలలో ఉన్న భారతీయ కంపెనీల ప్రధాన అమెరికా క్లయింట్లు తమ బడ్జెట్‌లను కుదించుకోవడం వల్ల భారతీయ సంస్థలు ప్రభావితమవుతాయి. ఇది కొత్త ఒప్పందాలు కుదరడానికి ఎక్కువ సమయం పట్టేలా చేస్తుంది. కొనసాగుతున్న ప్రాజెక్ట్‌లు ఆలస్యం అవుతాయి. ఆదాయ వృద్ధిపై ప్రభావం చూపుతుంది.బెర్న్‌స్టీన్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్



వంటి ఆర్థిక సంస్థలు ఇప్పటికే భారతీయ ఐటీ రంగంపై తమ రేటింగ్‌లను తగ్గించాయి. రాబోయే రోజుల్లో కష్టాలు తప్పవని సంకేతాలు ఇస్తున్నాయి. భారతీయ సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది. %వి%190 బిలియన్ల ఎగుమతుల్లో 50శాతం కంటే ఎక్కువ వాటా అమెరికాదే. అమెరికాలో ఏదైనా ఆర్థిక అనిశ్చితి లేదా ఖర్చుల తగ్గింపు భారతీయ ఐటీని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అధ్యక్షుడు ట్రంప్ కొత్త టారిఫ్ ప్రణాళికలు అమెరికాలో ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదాన్ని పెంచాయి. జె.పి. మోర్గాన్ ఈ అవకాశాలను 60శాతానికి పెంచింది. ఒకవేళ ఇది జరిగితే, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఐటీ సంస్థలకు స్వల్ప లేదా అసలు వృద్ధి ఉండకపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అవసరానికి మించిన ఖర్చులపై ఆధారపడే కంపెనీలు – అదనపు, అత్యవసరం కాని సాంకేతిక సేవలు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో వేగంగా అభివృద్ధి చెందిన అనేక పెద్ద, మధ్య తరహా భారతీయ ఐటీ సంస్థలు ఇందులో ఉన్నాయి.బిఎన్‌పి పారిబాస్ విశ్లేషకుడు కుమార్ రాకేష్ ఈ మందగమనం ప్రభావాలు సెప్టెంబర్ త్రైమాసికం నాటికి స్పష్టంగా కనిపిస్తాయని భావిస్తున్నారు. భారతీయ ఐటీ ఉద్యోగ మార్కెట్‌కు రాబోయే రోజులు అనిశ్చితంగా కనిపిస్తున్నాయి.

# ఘోర ప్రమాదం.. సీతారాముల కల్యాణం జరుగుతుండగా..




**జనగామ:** దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న వేళ జమగామ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. పాలకుర్తి మండలం వల్మిడి సీతారాముల కల్యాణోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. ఇవాళ (ఆదివారం) శ్రీరామ నవమి సందర్భంగా వల్మిడి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులంతా బంధుమిత్రులను పిలుచుకుని వేడుకకు హాజరయ్యేందుకు సిద్ధం అయ్యారు. పుణ్యస్నానాలు ఆచరించి అంతా వేదిక వద్దకు చేరుకున్నారు.

# వైసీపీ సోలో మిత్రులు లేరా వద్దా



వైసీపీ పుట్టాక మూడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసింది ఒకటి విజయం సాధించింది. అయితే ఇవన్నీ సోలోగానే. అంతా జగన్ క్రెడిట్ లోనే. ఓటమి కూడా ఆయనే తీసుకోవాలి అన్నది కూడా ఉంది. అయితే రాజకీయాలు ఒకప్పటిలా లేవు కాంగ్రెస్ పార్టీ ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఒంటి చేత్తో పాలించింది. ఎంతో సాధించింది కానీ ఈ రోజుకు చూస్తే కాంగ్రెస్ ఒంటరి పోరు అంటే ఆలోచిస్తుంది.తనకు నచ్చినా కాకపోయినా అందరితో కలసి వెళ్తోంది. అన్నీ పంచుకుంటోంది. అనేక రాష్ట్రాల్లో అలా కాంగ్రెస్ ఉనికిని కాపాడుకుంటోంది. దీని ఫలితాలు ఏదో నాటికి అయితే వస్తాయని బలంగా నమ్ముతోంది.

ఇక ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉన్న తమిళనాడులోని డీఎంకే సైతం పొత్తులు కడుతోంది.అలాగే తెలంగాణాలో బీఆర్ఎస్ కొంతకాలం లెఫ్ట్ పార్టీలతో దోస్తీ నెరపింది. ఉద్యమ కాలంలో అయితే ఎందరితోనో కలిసి కూడింది 2009 ఎన్నికల్లో టీడీపీతో 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునే ఎదిగింది. ఇక ఏపీలో చూస్తే జనసేన మొదటి నుంచి పొత్తులతోనే వస్తోంది. తెలుగుదేశం గురించి చెప్పాల్సింది వేరేగా లేదు పొత్తులకే కొత్త భాష్యం చెబుతూ ఎప్పటికప్పుడు ఎదుగుతూ వస్తోంది. పొత్తుల వల్ల అత్యధికంగా లాభపడిన పార్టీగా కూడా టీడీపీకి పేరుంది. మరి రాజకీయం ఇంతలా విపులంగా గతాన్ని వర్తమానాన్ని విడమరచి చెబుతూంటే వైసీపీ మాత్రం సోలో గీతాలన ఆలపిస్తోంది. ఒంటరి పోరుకే రెడీ అంటోంది ఆ పార్టీ నాయకులు అదే మాట మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని ఏకంగా టీడీపీ కూటమిలో కలిపేయడం ద్వారా అంబటి రాంబాబు తమకు ఎప్పటికీ ఇండియా కూటమి వైపు వెళ్ళే ఉద్దేశ్యమే లేదని చెప్పేశారు.అలాగే ఏపీలో వామపక్షాల విషయం కూడా వైసీపీ పట్టించుకోవడం లేదు ఇప్పటిదాకా పార్టీ ఒంటరిగానే ఆందోళనలు చేసింది. ఫ్యూఅర్ లో కూడా అదే రకమైన ఆలోచనలో ఉంది. నిజానికి చూస్తే ఏపీలో వామపక్షాలను కలుపుకుని పోతే వైసీపీకి బెటర్ అన్నది ఉంది. వారికి బలం తక్కువగా ఉన్నా సిద్ధాంత బలం ఎక్కువ. పైగా వారు ఉద్యమాలు చేస్తే అవి జనమలోకి బాగా వెళ్తాయి.

వారి దన్ను ఉంటే వైసీపీ నిరసనలూ హైలెట్ అవుతాయి. కార్మిక వర్గాలలో బలమైన సంఘాలు వారికి ఉన్నాయి. ప్రతీ నియోజకవర్గంలో కనీసంగా రెండు వేల ఓట్ల దాకా వామపక్షాలకు ఉంది అని ఒక లెక్క చెబుతారు.మరి ఢీ అంటే ఢీ కొడుతున్న ఏపీ రాజకీయాల్లో ప్రతీ ఒక్క ఓటీ కీలకమే అని వేరేగా చెప్పాల్సింది లేదు. ఆ విధంగా చూసుకుంటే కనుక కామ్రేడ్స్ లో చెలిమి వైసీపీకి మేలు అని అంటున్నారు. వారు చాలా వేగంగా జనాల ఒపీనియన్ ని చేంజ్ చేయగలరు అని అంటారు. వైసీపీ తానుగా విమర్శించే జనాలలో వచ్చే ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. అదే కామ్రేడ్స్ చేసే విమర్శలకు ఒక విలువ గౌరవం ఉంటాయని అంటున్నారు.అయితే వైసీపీ ఆలోచనలు మాత్రం ఒంటరి పోరుకే సై అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. మరో నాలుగేళ్ళలో ఎన్నికలు ఉన్నాయి. ఇంకా చాలా దూరం ఉంది. ఈ మధ్యలో ఏమైనా మార్పులు ఉంటాయా లేదా అన్నది తెలియదు కానీ వైసీపీ అధినాయకత్వం ధోరణి చూస్తే కనుక ఒంటరి పోరుకే రెడీ అన్నట్లుగానే ఉంది అని అంటున్నారు. వామపక్షాలు కూడా వైసీపీ ఫిలాసఫీ తెలుసు కాబట్టి ఆ వైపుగా ఎలాంటి ఆశలు పెట్టుకోవడం లేదు అని కూడా అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలతో బలంగా ఉన్న ఏపీ రాజకీయాల్లో వైసీపీ ఒంటరి పోరు ఆ పార్టీకి ఏ మేరకు మేలు చేస్తుంది. ఏ తీరం చేరుస్తుంది అన్నది అయితే వేచి చూడాల్సిందే మరి.

# అయోధ్య రాముడికి 'సూర్య'తిలకం.. చూసి తీరాల్సిన అద్భుతం

**ఉత్తరప్రదేశ్ :**నేడు దేశమంతా శ్రీరామ నామస్మరణతో పులకించిపోతోంది. భక్తులు రామయ్య ఆలయాలకు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి. గత ఏడాది జనవరిలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి. ఈ శుభ సందర్భంగా అయోధ్య ఆలయంలో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు తిలకంలా ప్రకాశించాయి. ఈ అపురూప ఘట్టాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ నిర్మాణం సమయంలోనే సూర్య కిరణాలు స్వామివారి నుదిట తిలకం దిద్దేలా శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ అద్భుత దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అయోధ్య రామాలయం నిర్మాణం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, నిపుణులు మరియు కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సంయుక్తంగా అయోధ్య రామాలయంలో ఈ సూర్య తిలకం వ్యవస్థను ఏర్పాటు చేశారు. గర్భగుడిలోని



బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా దీనిని రూపొందించారు.-కటకాలతో ప్రత్యేక ఏర్పాట్లు:రామయ్య విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడటానికి ఆలయం మూడవ అంతస్తులో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కుంభాకార – పుటాకార కటకాలను ఉపయోగించి, వాటిని పైపులతో అనుసంధానించి ఒక ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించారు. ఆలయం పైభాగంలో సూర్యకాంతిని గ్రహించడానికి ఒక పరికరం ఏర్పాటు చేశారు. అక్కడ గ్రహించిన కాంతి, పైపుల లోపల అమర్చిన కటకాల ద్వారా ప్రసరించి, బాలరాముడి నుదుటిపై అచ్చంగా తిలకం వలె కనిపిస్తుంది. ఈ అద్భుత దృశ్యాన్ని చూడటానికి భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.ప్రతి శ్రీరామ నవమి రోజున ఈ సూర్య తిలకం ఆవిష్కృతం అవుతుంది. దీని కోసం ప్రత్యేకమైన మెకానిజం ఉంది. గేర్ టీత్ మెకానిజం ద్వారా 365 రోజులు సూర్యకాంతిని గ్రహించే అద్దం కదులుతూ ఉంటుంది. సరిగ్గా శ్రీరామనవమి సందర్భంగా, అది నిర్ణీత స్థానానికి చేరుకుంటుంది, తద్వారా సూర్య కిరణాలు బాలరాముడి నుదుటిపై తిలకంలా పడతాయి. ఈ ఆలయ నిర్మాణంలో కేవలం వాస్తు శాస్త్రాన్నే కాకుండా, అనేక శాస్త్రీయ , సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని స్పష్టమవుతోంది.గత ఏడాది రాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత అయోధ్య రామాలయానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. కోట్లాది మంది భక్తులు అయోధ్యకు వచ్చి బాలరాముడిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదాలు పొందుతున్నారు. మహాకుంభమేళా సమయంలో త్రివేణి సంగమంలో చేశారు.

# డుగ్.. డుగ్.. ఇక బంద్! తెలంగాణలో బుల్లెట్ బండి బ్యాన్



తెలంగాణ రాష్ట్రంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిళ్ల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ వాహనాల నుండి వెలువడే అధిక శబ్దం ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుండటంతో ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోంది. తరాలు మారుతున్నా బుల్లెట్ బండికి ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. యువతరం దీనిపై ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారు. అయితే, కొందరు వ్యక్తులు తమ వాహనాల నుండి వచ్చే శబ్దాన్ని పెంచడానికి, అందరి దృష్టిని ఆకర్షించడానికి పెద్ద పెద్ద, అనధికారిక సైలెన్సర్‌లను అమర్చుకుంటున్నారు. దీనివల్ల రోడ్లపై ప్రయాణించేటప్పుడు చుట్టుపక్కల నివాసితులు, ఇతర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు.బుల్లెట్ బండి నుండి వచ్చే అధిక శబ్దం కేవలం ఇబ్బందికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ శబ్ద కాలుష్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అంతేకాకుండా, రహదారులపై వెళ్తున్నప్పుడు బుల్లెట్‌ల నుండి వచ్చే హఠాత్ మరియు పెద్ద శబ్దాలు ఇతర వాహనదారుల ఏకాగ్రతను దెబ్బతీస్తాయి, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా పెరుగుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడంలో ఆలస్యం జరగడం, డ్రైవింగ్‌పై సరైన దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి అధిక శబ్దం చేసే బుల్లెట్ బండ్లను నడపడం వల్ల వాహనదారులకు కూడా వినికిడి సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. బుల్లెట్ బైక్‌లకు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్‌లను ఉపయోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన 80 మందికి పైగా వాహన దారులపై కేసులు నమోదు చేసినట్లు ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ఎవరైనా తమ బుల్లెట్ బండ్లకు అనధికారిక సైలెన్సర్‌లను బిగిస్తే వారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. వాహనాలను సీజ్ చేయడం, భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలు కూడా తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల సాధారణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిక శబ్ద కాలుష్యం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే, బుల్లెట్ బండిని ఇష్టపడే కొంతమంది మాత్రం ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం కొందరి నిర్లక్ష్యం వల్ల అందరినీ ఇబ్బంది పెట్టడం సరికాదని వారు వాదిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, ప్రజల ఆరోగ్యం , భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు మరింత కఠినంగా అమలు చేయబడే అవకాశం ఉంది.

# ట్రంప్ టారిఫ్ లను ఎద్దేవా చేస్తూ చైనా ఏఐ వీడియో

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను చైనాకు చెందిన ఓ వార్తా సంస్థ వ్యంగ్యంగా విమర్శించింది. చిన్న దేశం, పెద్ద దేశం, మిత్ర దేశం, శత్రు దేశం అనే తేడా లేకుండా ట్రంప్ సుంకాలను పెంచడంపై చైనా గ్లోబల్ టెలివిజన్ నెట్‌వర్క్ రెండు నిమిషాల 45 సెకన్ల నిడివి గల ఓ వీడియోను రూపొందించింది.ట్రంప్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న 'విమోచన దినం' అంటే చాలా మంది అమెరికన్ల జీతాలు తగ్గించడమేనని, వారి ఖర్చులు పెంచడమేనని ఆ వీడియో ఎద్దేవా చేసింది. ట్రంప్ చర్యల వల్ల తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్లు నష్టపోయాయని గుర్తు చేసింది. సుంకల కారణంగా అమెరికన్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆ వీడియోలో చూపించారు. టారిఫ్‌ల ప్రకటన రోజును 'విమోచన దినం'గా అభివర్ణించడంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాల ధరలు పెరిగిపోవడంతో పాటు వాహనాల తయారీపై సుంకల ప్రభావాన్ని కూడా ప్రస్తావి ంచారు.ఇదిలా ఉండగా మరో మీడియా సంస్థ కూడా ఇదే తరహాలో ఒక వీడియోను విడుదల



చేసింది. అందులో ఒక కృత్రిమ మేధస్సు రోబోను 'టారిఫ్'గా చూపించారు. వాణిజ్య యుద్ధం, అశాంతికి దారి తీసే అధిక సుంకాలను భరించలేక ఆ రోబో తాను నిర్వీర్యం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆ వీడియోలో ఉంది.భారత్‌తో సహా పలు దేశాలపై ట్రంప్ పర స్పర సుంకాలు విధించారు. దీని కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఆర్థిక నిపు ణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు ఆర్థిక నిపుణులు అనుమానిస్తున్నారు.

# కడపలో జగన్ కు షాక్... మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా సోదరుడు అరెస్ట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను టార్గెట్ చేసి అసభ్య పదజాలంతో దూషించిన వారి పైన, అనేక వివాదాలలో ఉన్న వారి పైన వరుసగా కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. తాజాగా వైఎస్ జగన్ కు, వైసిపి నేత మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు ఊహించని షాక్ తగిలింది. అయన సోదరుడు అహ్మద్ బాషాను ముంబైలో పోలీసులు అరెస్ట్ చేశారు.అంజద్ బాషా సోదరుడు అహ్మద్ బాషా అరెస్టఅహ్మద్ బాషా పై అవుట్ లుక్ నోటీసులు ఉన్న నేపథ్యంలో ముంబై ఎయిర్పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కువైట్ కి వెళుతున్న క్రమంలో అతనిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. వినాయక నగర్ లోని ఒక స్థలం విషయంలో దాడి చేశారని కడప పోలీస్ స్టేషన్లో అతని పైన కేసు నమోదు కావడంతో కడప పోలీసులు అతనిని కడపకు తరలిస్తున్నారు.ఇక ఈ కేసు మాత్రమే కాకుండా కడప టిడిపి ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి లను అహ్మద్ బాషా అసభ్య పదజాలంతో దూషించిన కేసులు ఉన్నాయి. అంతేకాదు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు



శ్రీనివాసులు రెడ్డిపైన పోలీస్ స్టేషన్లోనే దాడికి ప్రయత్నం చేశారని అహ్మద్ బాషాపైన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కడప పోలీసులు అతనిని అరెస్ట్ చేసి కడపకు తీసుకువచ్చి సోమవారం కోర్టులో హాజరు పరిచే అవకాశం కనిపిస్తుంది.అంజాద్ బాషాకు తలనొప్పిగా అనుచరుడి వ్యవహారంఇదిలా ఉంటే ఇటు ఈ వ్యవహారం మాత్రమే కాకుండా, అనుచరుల అరెస్టుతో మరో వివాహం కూడా అంజాద్ బాషాకు తలనొప్పిగా తయారైంది. అంజద్ బాషా అనుచరుడు ఇబ్రహీం మియాను మహిళల దేహశుద్ధి చేసి, కడప వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. కొంతమంది మహిళల వద్ద మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి 50 లక్షలు అప్పు తీసుకుని 13 ఏళ్లు దాటిన తిరిగి చెల్లించకపోవడంతో, అప్పు ఇచ్చిన మహిళలు నిలదీశారు.మహిళలు అంజద్ బాషా ఇంటికి వెళ్లి ధర్నాదీంతో అతను ఆ డబ్బులను ఇబ్రహీం మియా అనే వ్యక్తికి ఇచ్చినట్టుగా చెప్పారు. దీంతో మహిళలు ఇబ్రహీం మియాను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.అయితే ఈ ఇబ్రహీం మియా అంజద్ బాషా అనుచరుడు కావడంతో ఆయన పోలీస్ స్టేషన్ కు వచ్చి తన అనుచరుడిని తీసుకుని వెళ్ళిపోయారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మహిళలు అంజద్ బాషా ఇంటికి వెళ్లి ధర్నా చేశారు. పెద్ద ఎత్తున వ్యతిరేక నినాదాలు చేశారు.దీంతో పోలీసులు మహిళలు తనపై దాడి చేశారని ఇబ్రహీం మియా ఇచ్చిన ఫిర్యాదుతో మహిళలపైన కేసు నమోదు చేశారు. ఇక డబ్బులు అడిగితే తమతో అసభ్యకరంగా మాట్లాడాడని ఇబ్రహీం మియా పైన మహిళలు ఫిర్యాదు చేయడంతో అతనిపైన కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష మందికి ముత్యాల తలంబ్రాలు కంకణం ప్యాకింగ్ ప్రారంభించిన టీటీడీ

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 78,496 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,046 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.60 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.

29 కంపార్ట్మెంట్లల్లోవైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 29 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా



ఆరంభం అయ్యాయి. నేటి నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.ఒకే శిలపై..ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలా నగరంగా పిలుస్తారు. శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు.అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు.ఈ ఉదయం 9:30 నుండి 10:15 నిమిషాల మధ్య వృషభలగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించారు అర్చకులు. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేశారు.అష్టదిక్పాలకులకు ఆహ్వానం..

రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

# ఆ చారిత్రాత్మక ఆలయ ప్రత్యేకత అదే..



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 78,496 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,046 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.60 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 29 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా ఆరంభం అయ్యాయి. నేటి నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతా మూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరంగా పిలుస్తారు. శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు.ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ఉదయం 9:30 నుండి 10:15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అర్చకులు. కోదండరాముడి బ్రహ్మోత్సవాలకు సర్వ దేవతలనూ ఆహ్వానిస్తారు. సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు శేష వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు. 7వ తేదీన ఉదయం వేణుగాణ అలంకారంలో కటాక్షిస్తాడు. రాత్రి– హంస వాహన సేవ ఉంటుంది. 8న ఉదయం వటపత్రశాయి అలంకారం, రాత్రి సింహ వాహనం, 9న ఉదయం నవనీత కృష్ణాలంకారం, రాత్రి హనుమంత వాహనంపై స్వామివారు ఊరేగుతారు.

# ఈ కోడలు మామూలుది కాదు..అత్తను ఈడ్చి కొట్టింది మొగుడిని చితకబాదింది



మధ్యప్రదేశ్లోని గ్వాలియర్లో ఓ దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వృద్ధురాలు ఓల్డ్ ఏజ్ హోమ్కి వెళ్లడానికి ఒప్పుకోకపోవడంతో ఆమె కోడలు దారుణంగా కొట్టింది. అంతేకాదు, ఆమెను నేలకేసి కొట్టి, ఈడ్చి, గోడకేసి బాదింది. కొడుకు అడ్డుకోబోతే, తన వాళ్లను పిలిపించి మరీ భర్తను చితకబాదింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో ఈ దారుణమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి. కోడలి కుటుంబ సభ్యులకు, ఆమె భర్త తల్లిదండ్రులకు మధ్య ఇంట్లో గొడవ జరిగింది. కోడలు తన భర్త తల్లిదండ్రుల ఇంటికి మనుషుల్ని పిలిపించి, తన భర్తను కూడా కొట్టించింది. బాధితురాలి పేరు సర్లా బత్రా (70). ఆమె తన కొడుకు విశాల్, కోడలు నీలికా, మనవళ్లతో కలిసి ఉంటోంది. కోడలు తమ ఆస్తిని లాక్కోవాలని చూస్తోందని, అందుకే తనను ఓల్డ్ ఏజ్ హోమ్కి పంపించాలని ప్రయత్నిస్తోందని సర్లా ఆరోపించింది. ఘటన జరిగిన రోజు, కోడలు చిన్న ఇంటి విషయమై అత్తగారితో గొడవ పెట్టుకుంది. కొడుకు అడ్డుకోడానికి ప్రయత్నించగా నీలికా తన తండ్రిని, తమ్ముడిని పిలిచింది. వాళ్లు ఇంట్లోకి చొరబడి సర్ల బత్రాను తిట్టడమే కాకుండా ఆమె కొడుకును కూడా కొట్టడం మొదలుపెట్టారు.అత్తగారు కొడుకును కాపాడటానికి ప్రయత్నించగా నీలిమా ఆమెను కొట్టి, నేలకేసి కొట్టింది. కాళ్లతో తన్ని, తలను గోడకు బాదింది. ఫిర్యాదు చేస్తే చంపేస్తామని కూడా బెదిరించారని సమాచారం. పోలీసులు సీసీటీవీ ఫుటేజీ చూపించినా కేసు నమోదు చేయలేదని తెలుస్తోంది. నిందితుల ఒత్తిడి వల్లే వారు అలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. తర్వాత బాధితులు పెద్ద పోలీసు అధికా రులను ఆశ్రయించడంతో ఎఫ్ ఐఆర్ నమోదు చేశారు. గ్వాలియర్ డీఎస్పీ రాబిన్ జైన్ ఈ ఘటనపై స్పందించారు. "ఆదర్శ్ కాలనీలో 1–2 రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. వైర ల్ వీడియోలో ఒక కోడలు తన అత్తగారిని, భర్తను కొడు తు న్న దృశ్యాలు ఉన్నాయి. శారీరక హింసపై అధికారిక ఫిర్యాదు అం దింది. మేము కేసు నమోదు చేశాము," అని ఆయన అన్నారు.

# 'అంటిలియా' సీక్రెట్! వక్ఫ్ భూమిలో అంత పెద్ద ఇల్లు ఎలా కట్టారు

ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, భారతీయ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నివాసం 'అంటిలియా' మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటైన ముఖేష్ అంబానీ 'అంటిలియా'ను దాదాపు రూ.15,000 కోట్లతో నిర్మించారు. అయితే ఈసారి ఈ ఇల్లు ధర లేదా అంబానీల గురించి కాకుండా వక్ఫ్కు సంబంధించిన వివాదంతో చర్చనీయాంశమైంది. ముఖేష్ అంబానీ 'అంటిలియా' వక్ఫ్ భూమిలో నిర్మించబడిందని కొందరు వాదిస్తున్నారు. అసలు ఈ వాదనలో ఎంత నిజం ఉందో తెలుసుకుందాం.



దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవేత్త అయిన ముఖేష్ అంబానీ ఇల్లు 'అంటిలియా' మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడంతో ఈసారి చర్చ మొదలైంది. ముంబైలోని పెరేడ్ రోడ్ ప్రాంతంలో ఉన్న 'అంటిలియా' వక్ఫ్ బోర్డు భూమిలో నిర్మించబడిందని కొందరు ఆరోపిస్తున్నారు. 2002లో ముఖేష్ అంబానీ వక్ఫ్ బోర్డు నుంచి దాదాపు రూ.21 కోట్లకు నాలుగున్నర లక్షల చదరపు అడుగుల ప్లాట్ను కొనుగోలు చేశారు.అయితే, 2005లో ఈ విషయం కోర్టుకు కూడా చేరింది. అప్పుడు మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు ఈ విషయమై వాదనలు వినిపించింది. ఆ సమయంలో జరిగిన ఒప్పందంలో అప్పటి ఛైర్మన్, సీఈఓ పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు భూమిపై ఉన్న దావా కారణంగా ఆ సమయంలోనే ఈ ఒప్పందం వివాదాస్పదమైంది. మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన ఒక నివేదికలో 1986లో కరీం భాయ్ ఇబ్రహీం అనే వ్యక్తి మత విద్య, అనాథ శరణాలయం కోసం వక్ఫ్ బోర్డుకు ఈ భూమిని ఇచ్చారని, అయితే బోర్డు దానిని అంబానీకి విక్రయించిందని పేర్కొన్నారు.వక్ఫ్ వద్ద ఎంత భూమి ఉంది?మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదిక ప్రకారం వక్ఫ్ బోర్డు ఆస్తులను వ్యక్తిగత ఉపయోగం కోసం విక్రయించకూడదు. ఈ విషయం చాలా కాలంగా కోర్టులో పెండింగ్లో ఉంది. వక్ఫ్ భూమిపై దావా వేయడం ఇది మొదటిసారి కాదు, ఇలాంటి అనేక కేసులు ఉన్నాయి. 1950లో భారతదేశంలో వక్ఫ్ బోర్డు వద్ద కేవలం 52,000 ఎకరాల భూమి ఉండగా, 2025 నాటికి అది 9.4 లక్షల ఎకరాలకు పెరిగిందని అంచనా వేస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

# జమిలీ ఎన్నికలపై కేంద్రం సంచలన ప్రకటన



జమిలీ ఎన్నికలు.. కొద్దికాలంగా దేశంలో అందరినీ షేక్ చేస్తున్న విషయం. బీజేపీ ఎప్పుడు దేశంలో ఒకేసారి ఎన్నికలు పెడుతుందోనని రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు, ప్రతిపక్ష కాంగ్రెస్ సహా అందరూ భయంతో వణికిపోతున్నారు. రాష్ట్రాల్లోని తమ పదవీ కాలం సైతం ప్రమాదంలో పడుతుందని పార్టీలన్నీ కంగారు పడుతున్నాయి. జమిలీ వస్తే బీజేపీకి లాభం అన్న ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో జమిలీ ఎన్నికలపై రోజుకో వార్త మీడియాలో ప్రచారం అవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా సంచలన ప్రకటన చేసింది.

కేంద్ర ఆర్థిక –కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' భావనపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. రాబోయే ఎన్నికల్లో ఇది అమలు చేయబడదని ఆమె స్పష్టం చేశారు. ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2024 లోక్సభ ఎన్నికల్లో దాదాపు రూ. 1 లక్షల కోట్లు ఖర్చు చేశారని, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఈ భారీ వ్యయాన్ని ఆదా చేయవచ్చని అన్నారు."పార్లమెంటు – అసెంబ్లీ సభ్యులను ఎన్నుకోవడానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ %+ఞా%కి దాదాపు 1.5 శాతం వృద్ధి కలుగుతుంది. విలువ పరంగా, రూ. 4.50 లక్షల కోట్లు ఆర్థిక వ్యవస్థకు చేరుతాయి. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' భావనకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ" అని ఆమె అన్నారు. కొన్ని పార్టీలు 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' చొరవపై "తప్పుడు ప్రచారం" చేస్తున్నాయని, దానిని గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని నిర్మలా సీతారామన్ ఆరోపించారు.2034 తర్వాత మాత్రమే ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నామని, అప్పటి రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పుడు పునాది వేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. "ఈ భావన అనేక సందర్భాల్లో విస్తృతంగా చర్చించబడింది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టినది కాదు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' 1960ల వరకు ఉనికిలో ఉంది. దీని ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకుని మద్దతు ఇస్తే 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' భావన దేశాన్ని ముందుకు తీసుకువెళుతుంది" అని కేంద్ర మంత్రి అన్నారు.దివంగత డీఎంకే నేత ఎం. కరుణానిధి 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' భావనకు మద్దతు ఇచ్చారని, అయితే ఆయన కుమారుడు, ప్రస్తుత ముఖ్య మంత్రి ఎం. కె. స్టాలిన్ తన తండ్రి అడుగుజాడలను అనుసరించడం లేదని, బదులుగా దానిని వ్యతిరేకిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.'ఒకే దేశం, ఒకే ఎన్నిక' భావన ఎవ రిదో "పెంపుడు" ప్రాజెక్ట్ కాదని, దేశ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దీనిని రూపొందించారని నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటించారు.దీంతో ఇప్పట్లో దేశంలో చేసినట్టైంది.

# నౌకలు వెళ్లేందుకు పైకెత్తే వంతెన.. తమిళనాడులో ఇంజనీరింగ్ అద్భుతం

రామ నవమి పర్వదినాన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడుకు భారీ బహుమతులు అందించనున్నారు. దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ సముద్రపు వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ వంతెన ప్రత్యేకత ఏమిటంటే దీని మధ్య భాగం పైకి కిందకు కదులుతుంది. తద్వారా నౌకలు ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లడానికి వీలు కలుగుతుంది. ఈ వంతెనకు నూతన పంబన్ వంతెన అని పేరు పెట్టారు. దీనితో పాటు రామేశ్వరం–తాంబరం (చెన్నై) మధ్య కొత్త రైలు సేవలను కూడా ప్రారంభించనున్నారు.

ఈ వంతెనను మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటలకు రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దర్శనం తర్వాత దాదాపు 1:30 గంటలకు అదే రాష్ట్రంలో 8,300 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన వివిధ రైలు, రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.భారతీయ ఇంజనీరింగ్ అద్భుతందాదాపు 2.08 కిలోమీటర్ల పొడవు మరియు 700 కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించిన పంబన్ వంతెన కేవలం ఉక్కు, కాంక్రీటు నిర్మాణం మాత్రమే కాదు. ఇది భారతీయ ఇంజనీరింగ్ అద్భుతమైన విజయానికి చిహ్నం. రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించే ఈ వంతెనను విశ్వాసానికి, భవిష్యత్తుకు మార్గంగా కూడా చూడవచ్చు. ఈ వంతెన నిర్మాణం భారతీయ సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి చాటి చెప్పింది. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది.111 ఏళ్ల తర్వాత కొత్త రూపుపంబన్ వంతెనను మొదట 1914లో దక్షిణ భారతదేశంలోని రామేశ్వరానికి కనెక్టివిటీని అందించడానికి నిర్మించారు. ఇది భారతదేశపు మొట్టమొదటి సముద్రంపై నిర్మించిన రైలు వంతెన. 111 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఈ వంతెన సరికొత్త రూపుతో సిద్ధమైంది.నౌకలు, రైళ్లు సులభంగా రాకపోకలు



ఈ వంతెన ప్రత్యేకత ఏమిటంటే ఇది నౌకలు వెళ్లడానికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ వంతెన పొడవు 2.08 కిలోమీటర్లు. ఇందులో 18.3 మీటర్ల పొడవైన 99 స్పాన్లు, 72.5 మీటర్ల పొడవైన ఒక వర్టికల్ లిఫ్ట్ స్పాన్ ఉన్నాయి, ఇది 17 మీటర్ల ఎత్తు వరకు పైకి లేస్తుంది. కొత్త పంబన్ వంతెన పాత వంతెన కంటే 3 మీటర్లు ఎత్తుగా ఉంది. దీనివల్ల పెద్ద నీటిపై ప్రయాణించే భారీ నౌకలు కూడా సులభంగా వెళ్లడానికి వీలు కలుగుతుంది. నిరంతరాయంగా రైలు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. పంబన్ వంతెనపై రైలు గరిష్ట వేగం గంటకు 160 కిలోమీటర్లు అయినప్పటికీ, ప్రస్తుతం భద్రతా కారణాల దృష్ట్యా దీనిని గంటకు 80 కిలోమీటర్లకే పరిమితం చేశారు. బలమైన గాలులు వీచిన తర్వాత కూడా వంతెనపై ట్రాక్షన్ సిస్టమ్ సజావుగా పనిచేస్తుంది.ఈ వంతెనను నిర్మించడానికి దాదాపు 750 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ డైరెక్టర్ ఎంపీ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కొత్త పంబన్ వంతెన రాబోయే 100 సంవత్సరాల వరకు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో రైలు రాకపోకలకు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. అయితే, ఈ వంతెన గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని కూడా తట్టుకోగలదు. కానీ రామేశ్వరం వైపు వంపు ఉండటం వల్ల భద్రతా దృష్ట్యా వేగాన్ని గంటకు 80 కిలోమీటర్లకే పరిమితం చేశారు.రైలు, రహదారి ప్రాజెక్టుల ప్రారంభందీంతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులో 8,300 కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో చేపట్టనున్న వివిధ రైలు, రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**గంగాధర, ఏప్రిల్ 6 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఈరోజు గంగా ధరలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీమాన్ సముద్రాలు వేణుగోపాల ఆచార్యులు,శ్రీమాన్ సముద్రాలు శ్యామసుందర్ ఆచార్యులు మరియు ఆలయ చైర్మన్ దే శెట్టి నరసయ్య కార్యదర్శి మడ్లపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ గాలి పల్లి శ్రీనివాస్,దొడ్ల ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నం తిరుపతి, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, దూలం బాల గౌడ్ వివిధ కుల సంఘాల పెద్దలు అందరూ సహకరించి కళ్యాణ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో లలిత ట్రస్ట్ సేవా భక్తులు



**గంగాధర, ఏప్రిల్ :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఈరోజు శ్రీరామ దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి లలిత ట్రస్ట్ సేవకు వచ్చిన భక్తులు పుప్పాల మంజుల, గుడెల్లి దేవక్క, విలాసాగరం అంజవ్వ, గుర్రం లచ్చవ్వ, గుర్రం రేణుక, బత్తిని అరుణ రాజు, మాలేపు లక్ష్మి, బత్తిని భవాని తిరుపతి, విలాసాగరపు పుష్పల, విలాసాగరపు వందన, మల్యాల లక్ష్మి, సంతోషి,భూమవ్వ,కలికోట సువర్ణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము



**గంగాధర, ఏప్రిల్ 6 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ( పత్తి కుంటపల్లి ) శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారామస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో మార్పులకు శ్రీ కారం...

● తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా బండారి రమేష్ నియామకం



**తిమ్మాపూర్,ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీలో మార్పులకు పార్టీ జిల్లా అధిష్టానం శ్రీకారం చుట్టింది. పార్టీని మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం కోసం జిల్లా అధిష్టానం ఈ చర్యలకు ఉపక్రమించింది. పార్టీలో యువతకు అవకాశాలు ఇస్తూనే పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకుల సేవలను గుర్తిస్తూ వారికి జిల్లా పార్టీ కార్యవర్గం లో సముచిత స్థానం కల్పించాలన్నదే ఇందుకు కారణమని పార్టీ అధిష్టానం పేర్కొన్నది. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పోలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమించారు. ఈ మేరకు ఆదివారం పోలంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన సందర్భంగా రమేష్ కు ఆయన నియామక పత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా నియామకమైన బండారు రమేష్ ను అభినందిస్తూ మండలంలో పార్టీ పటిష్టతకు, పార్టీ శ్రేణుల్లో ఐక్యతకు పాటుపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన మోరపల్లి రమణారెడ్డి సేవలను గుర్తిస్తూ జిల్లా పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. పార్టీలో జవసత్వాలు నింపడం కోసం యువతకు అవకాశాలు కల్పిస్తామని, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇక నుంచి యువతకు పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బొడిగె కొండయ్య, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, భూదారపు శ్రీనివాస్, సిరిగిరి రంగారావు, గుంటి మల్లేశం, రెడ్డిగాని రాజు, కొత్తపల్లి వినోద్, డి సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి...

● ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వగృహంపై పార్టీ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర....





**కరీంనగర్,ఏప్రిల్6:** నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ, దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**టేక్మాల్, ఏప్రిల్ 06:** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ రామ చలం గుట్టపై శ్రీశ్రీశ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. చైత్ర శుద్ధ నవమి ఆదివారం రోజున ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే గణపతి పూజ , గోపూజ గురుపూజ అగ్ని ప్రతిష్ట శ్రీరామ మూల మంత్రము, నిర్వహించారు. ఉదయం గ్రామ పూర వీధుల గుండా రామ చలం గుట్ట పైకి బోనాలు, గండజ్యోతి లు, వివిధ రకాల మొక్కలు భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం సీతారాముల విగ్రహాలను కళ్యాణ వేదికపై స్వాగతించి వేద బ్రాహ్మణ పండితులచే అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణాన్ని నిర్వహించరు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కల్యాణోత్సవంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు పాటలు భక్తులను కనువిందు చేశాయి. సాయంత్రం సీతారాముల పల్లకి సేవ భజన సంకీర్తనలతో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హజ్ యాత్రలో విధిగా నియమాలను, పద్ధతులను పాటించాలి

● హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వీ ● లబ్బయిక్ హజ్ సొసైటీ ఎల్ఈడి స్క్రీన్ డిజిటల్ పద్ధతిలో హజ్ యాత్రికులకు శిక్షణ...




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 06:** హజ్ యాత్ర 2025 సంవత్సరానికి వెళ్లేవారు హజ్ యాత్రలో భాగంగా కనీస నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని మాస్టర్ హజ్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వి సందేశం ఇచ్చారు. నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో లబ్బయిక్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా డిజిటల్ పద్ధతిలో రెండవ శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ హాజరై హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తిస్థాయి నియమాలను, పద్ధతులను కూలంకషంగా వివరించారు. లబ్బయిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సొసైటీల ద్వారా పొందేటువంటి సేవలు, విమానయానం, ఇమ్మిగేషన్, వసతులు, సౌకర్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వి, లబ్బయిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హక్, ఉపాధ్యక్షుడు హాఫిజ్ ముదస్సిర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి హాఫిజ్ రిజ్వాన్, సభ్యులు అబ్దుల్ కరీం జాహిద్, హాఫిజ్ వసీముద్దిన్, సాధక్ అలీ, తాజ్, హఫీజ్ తో పాటు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన హజ్ యాత్రికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**గంగాధర, ఏప్రిల్ 6 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో ఈరోజు భూత్ అధ్యక్షులు ముధం అనిల్, కడపల తిరుపతి,వేముల గంగయ్య ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ గారు జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్ గారు జిల్లా చేనేత సెల్ కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్ మండల ఉపాధ్యక్షులు వడ్నాల రాజు హర్షరాజు మండల కార్యదర్శి బైరి ప్రభాకర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి పెరిక మహేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్ యువ మోర్చా కార్యదర్శి విక్రం మరియు వివిధ మండల నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం కమనీయం కడు రమనీయం...

● రాములోరి పెళ్లికి అశేష జనం హాజరు...



**జగిత్యాల, ఏప్రిల్ 06:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ ఉత్సవం వేద పండితులు మురళి ధీరజ్ హర్షిత్ సమక్షంలో కన్నుల పండుగగా కమనీయం రమణీయంగా జరిగింది.. ఈ కళ్యాణ ఉత్సవానికి భక్తులు జనం విశేషంగా హాజరయ్యారు.. కళ్యాణోత్సవానికి ముందుగా ఆలయ చైర్మన్ గోపి వీరారెడ్డి స్వామివారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణం ఉత్సవానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.. ఈ కళ్యాణ ఉత్సవంలో 15 మంది దంపతులు పూజలు జరిపించుకున్నారు. అనంతరం భక్తులు మహిళలు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి ఆనందం ప్రసూన దంపతులు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపు వీరారెడ్డి మాల ధరించిన స్వాములు గ్రామస్తులు మహిళలు భక్తులు యువకులు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

● జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్... ● జాతీయ భావజాలం, సిద్ధాంత బలంతోనే బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది.. ● జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...







**కరీంనగర్,ఏప్రిల్ 5:** భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లోబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్లోని విద్యానగర్,38వ డివిజన్ 361వ పోలింగ్ బూత్ లలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. భారతీయ జనతా పార్టీ 45 ఏళ్ల ప్రయాణం ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలను ఎదుర్కొని నేడు ఈ స్థాయికి చేరుకుందన్నారు. జాతీయ భావ జాలం, సిద్ధాంత బలంతో పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి చేరుకుందన్నారు. ప్రపం చంలో నే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి యేనన్నారు. దేశం కోసం ధర్మ బద్ధంగా పనిచేసే బిజెపి పాలన పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని తెలిపారు దేశంలో రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు వరుసగా మూడుసార్లు దేశాన్ని ఏలే స్థితిలో ఉందని, 16 రాష్ట్రాలలో బిజెపి స్వతహాగా అధికారంలో ఉండి, ఆరు రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తుందన్నారు.కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత, జాతీయ భావం కారణంగానే బిజెపి ముందుకెళుతున్నదని, పార్టీ కోసం ఎంతోమంది తన జీవితాలను త్యాగం చేశారని, ప్రజల సేవయే ముఖ్యంగా, దేశాభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తున్నదని తెలిపారు. నగరంలోని ఆయా ప్రాంతాల్లో జరి గిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, జాడి బాల్ రెడ్డి,కోమల ఆంజనేయులు, ఏల్కపల్లి రమేష్ గుండారపు సంపత్,రెడ్డి శ్రీనివాస్,శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్, న్యాత ప్రవీణ్, భగత్ సేన,ఈశ్వర్,ఆంజనేయులు, మామిడి రమేష్, కొంగల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు....

● పలు ప్రభుత్వ కార్యాలయాలు అకస్మికంగా తనిఖీ కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్, ఏప్రిల్ 06:** ఆసుపత్రి, కేజీబీవీ, సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ, సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ , జిల్లాలో నిరంతర విద్యుత్ అందించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ మందులు నిల్వ చేయి స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించి ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్య అందించాలని వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని, సమయపాలనతో విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ ఆదేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నలతో , జవాబులతో సామర్థ్యాలను పరీక్షించారు. సానుకూల సమాధానం విద్యార్థుల నుండి రాబట్టి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన మెనూ అందించి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. స్టోర్ రూమ్ను పరిశీలిస్తూ కూరగాయలు పప్పు దినుసులు నాణ్యతతో కూడినవి ఉండాలని, భోజనం తయారు చేసిన వెంటనే రుచి సూచి ప్రాధాన్యతనిస్తూ తయారు చేసిన మెనూ తప్పనిసరిగా టేస్ట్ చూడాలని తదుపరి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలని చెప్పారు జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉంటున్నాయని కలెక్టర్ వివరించారు.తదుపరి మండల కేంద్రంలో 33/11 KV విద్యుత్ సబ్స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా మండల కేంద్రంలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది 24 గంటలు విద్యుత్ అందించడానికి మీ శాఖ ద్వారా తీసుకున్న చర్యలు, ఓవర్ లోడింగ్ ,సంబంధించిన విషయాలను విద్యుత్ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ అందించడం లక్ష్యంగా అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ లో,కార్పొరేట్ కోచింగ్, ఇన్స్టిట్యూట్స్ పేర్లతో, విద్యా వ్యాపారం

● పేరు ఒకటి, నడి చేదొకటి ● విద్యా వ్యాపారం ● పట్టించుకోని విద్యాధికారు లు ● లక్షల్లో ఫీజులు ● మోసపోతున్న తల్లిదండ్రులు

● త్వరలో ఆ విద్యాసంస్థల వివరాలు వెల్లడి

● విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్...



**కరీంనగర్,ఏప్రిల్6:** నేటి సమాజంలో విద్య వ్యాపారంగా మారిందా? అంటే, అవుననే చెప్పాలి, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సులభంగా డబ్బులు సంపాదించడానికి, విద్య వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. అమాయకులైన తల్లిదండ్రులకి, మాయ మాటలు చెప్పి తమది కార్పొరేట్ విద్యాసంస్థ అని నమ్మించి, ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేసుకుని, ఇటు తల్లిదండ్రులను మోసం చేస్తూ, పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు, హంగుల అద్దె భవనాల్లో, రంగురంగుల తరగతి గదులు చూపించి, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, విద్యాధికారుల మౌనం వెనుక రహస్యం ఏంటనీ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఈ అనుమతి లేని, కోచింగ్ లు, ఇన్స్టిట్యూట్స్ పై చర్యలు ఎందుకు తీసుకువట్లేదని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, దొంగ పేర్లతో ఇంటింటికి ప్రచారం చేస్తూ, అడ్మిషన్ లు చేస్తూ ఉంటే, అధికారులు ఏం చేస్తున్నట్టు, అమాయకులైన తల్లిదండ్రులకి అసత్యాలు చెప్పి, వాళ్ల పిల్లలని అనుమతి లేని ఈ సంస్థల్లో చేర్పించుకుంటున్నారు, ఇటీవల ఒక దినపత్రిలో, మా సంస్థతో కరీంనగర్లో ఎవరికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదనీ, మా పేరు వాడుకుంటున్నారని, ఒక కార్పొరేట్ విద్యాసంస్థ ప్రకటన కూడా ఇవ్వడం జరిగింది, తల్లిదండ్రులు తమ పిల్లలని చేర్పించే ముందు, ఆ విద్యా సంస్థకి అనుమతి ఉందా లేదా? అది నిజంగా కార్పొరేట్ సంస్థ నా!లేక పేరు వాడుకుంటున్నారా!, అనే విషయాన్ని గమనించాలి, ఇప్పటికైనా విద్యాధికారులు, కార్పొరేట్ సంస్థల పేరుతో అనుమతి లేకుండా అడ్మిషన్ చేసిన, ఈ సంస్థలపై చర్యలు తీసుకొని, నిజాలను బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు, లేనిపక్షంలో త్వరలోనే కార్పొరేట్ సంస్థల పేరుతో, అనుమతి లేకుండా నడుస్తున్న ఈ కళాశాలల పేర్లు, మరియు వాటిలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల, వివరాలతో, తదుపరి దినపత్రికల్లో ప్రచురిస్తామని విజయ్ కుమార్ నారమళ్ళ సీనియర్ జర్నలిస్ట్ అన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 6:** ఆదివారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామం లోని శ్రీ సాకేత రామాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్యే నాగరాజు అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన – సింగిలాల్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు రాజేష్, డివిజన్, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం

● బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల, ఏప్రిల్ 6 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో మండలంలోని అన్ని బూత్ ల అధ్యక్షుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణలు నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో చిట్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా భాజపా జెండాను ఎగురవేశారు. అనంతరం బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడారు. 1951లో భారతీయ జనసంఘ్ రూపంలో మొదలైన ఈ ఉద్యమం, 1980లో అధికారికంగా భారతీయ జనతా పార్టీగా (బీజేపీగా) మారిందని, 2 సీట్లతో మొదలైన ఈ ప్రయాణం, నేడు 20 రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిన పార్టీగా ఎదిగిందన్నారు మోదీ నాయకత్వంలో2047 కల్లా 'వికసిత్ భారత్' గా మన దేశాన్ని తీర్చిదిద్దడం మన లక్ష్యమని, ప్రతి గ్రామంలో కమలం వికసించాలి..ప్రతి గుండెల్లో దేశభక్తి జ్వాల దహించాలి..ప్రతి బూత్ లో మన బీజేపీ జెండా ఎగురాలన్నారు.మతం, కులం, ప్రాంతం–ఇవన్నీ ఓ పక్కకు పెట్టి బీజేపీ ఓటమి కాదు..ఒప్పందం చేసిందని, దేశాభివృద్ధితో..వాగ్దానాల కోసం కాదు..జీవితాలు మార్చడానికే పీఎం కిసాన్ యోజన వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు. సీనియర్ నాయకులు చెక్క నరసయ్య. గుండ సురేష్.మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు .మండల కార్యదర్శి నల్ల శ్రీనివాస్ రెడ్డి. బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్.ఓబీసీ మోర్చ మండలాధ్యక్షుడు అనుప మహేష్.ఎస్ టి మోర్చా జిల్లా కార్యదర్శి కేంసారపు ప్రభాకర్. ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి వల్ల ల ప్రవీణ్. మండల అధికార ప్రతినిధి రావుల రాకేష్.గుర్రపు రవి. ర్యాకం శ్రావణ్.శివ.రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**హనుమకొండ, ఏప్రిల్ 6:** శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం హన్మకొండ రుద్రేశ్వర స్వామి వేయి స్థంబాల గుడిలో జరిగిన నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహలక్ష్మి – రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడిశెట్టి సతీష్, పల్లె రాహుల్ రెడ్డి, పల్లం రమేష్, ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి!

- వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు



**హనుమకొండ, ఏప్రిల్ 6:** వర్ధన్నపేట టౌన్ పరిధిలో ఉన్న రామాలయంలో అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ని స్టేజి వద్దకు పిలిచి ఆహ్వానించకపోవడం దేవుడు అందరికీ సమానమే, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కైనా, ఎవరైనా అందరినీ గౌరవించడం మానవుని లక్షణమని, అది ఒక సంస్కరం ఆధునిక యుగంలో ఇంకా కుల వివక్షత చూపుతూ ఒక దళిత ప్రజాప్రతినిధి నీ ఆహ్వానించకపోతే మామూలు సామాన్యులను దళితులను ఇంకా ఎలా గుడి వద్ద ఉంచుతారని, ఇప్పటికైనా ప్రజలు దళితులను కించపరచడం అవమానపరచడం అగౌరవ పరచడం మానుకోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తి, వ్యక్తులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తూ నిర్వాహకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని, మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ తరఫున దళితులకు ఎక్కడైనా అన్యాయం జరిగిన కించ పరుస్తూ మాట్లాడిన వారి కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తానని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి: సబిత ఇంద్రారెడ్డి

**కందుకూరు,ఏప్రిల్ 6:** ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లిలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.దర్శనం అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామం, నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భగవంతుని కృప ప్రజలపై ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.

# ఇజ్రాయెల్ తెగింపు.. ఇద్దరు యూకే ఎంపీల నిర్బంధం



ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ పార్లమెంటు సభ్యులను (ఎంపీలు) ఇజ్రాయెల్ అధికారులు అడ్డుకుని నిర్బంధించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనను బ్రిటన్ తీవ్రంగా పరిగణిస్తోంది. యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ ఈ చర్యను ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఖండించారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి.లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు మహిళా ఎంపీలు శనివారం లండన్‌లోని లుటాన్ విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. యువాన్ యాంగ్ ఎర్లీ, వుడ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, అబ్తిసామ్ మొహమ్మద్ షెఫీల్డ్ సెంట్రల్‌కు ఎంపీగా ఉన్నారు. టెల్‌అవీవ్‌లోని విమానాశ్రయంలో దిగిన వెంటనే ఇజ్రాయెల్ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని నిర్బంధించినట్లు తెలుస్తోంది. అయితే కొంత సమయం తర్వాత వారిని విడుదల చేశారు.ఈ ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.ఇజ్రాయెల్ చర్యపై యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా స్పందించారు. "ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను" అని లామీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించిందని లామీ స్పష్టం చేశారు. ఇలాంటి సమయంలో యూకే ఎంపీలను నిర్బంధించడం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇద్దరు యూకే ఎంపీలను నిర్బంధించిన ఘటనను బ్రిటన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇజ్రాయెల్‌తో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపే అవకాశం ఉంది. ఒక వైపు గాజాలో శాంతి కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఉంది.

# ఉద్యోగులకు గొలుసులు కట్టి కుక్కల్లా నడిపించిన ప్రైవేటు కంపెనీ

ఈ ఉదంతం గురించి తెలిస్తే.. మనం రాతి యుగంలో ఉన్నామా? అన్న భావన కలిగేలా చేస్తుంది. కేరళలో చోటు చేసుకున్న ఈ అమానవీయ ఘటన షాకింగ్ గా మారింది. ఎంత ప్రైవేటు సంస్థ అయితే మాత్రం సరిగా పని చేయని ఉద్యోగులను ఇంత దారుణ శిక్ష విధిస్తారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. పని తీరు సరిగా లేదన్న ఆరోపణలతో కుక్కల మాదిరి ఉద్యోగులకు గొలుసులు కట్టి.. కుక్కల మాదిరి నడిపించటమే కాదు. చిల్లర నాణెలు విసిరి.. వాటిని నోటితో తీయించిన దుర్మార్గం వెలుగు చూసింది.

దీనికి సంబంధించిన వీడియోలు టీవీ చానళ్లలో టెలికాస్టు కావటంతో ఈ అంశం పెను సంచలనంగా మారింది. ఈ వీడియోలపై కేరళ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. వెంటనే స్పందించిన కార్మిక శాఖ ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. సదరు కంపెనీ మీద తక్షణమే విచారణ జరిపి.. నివేదిక ఇవ్వాలని చెప్పారు. దీంతో.. పోలీసులు ఈ కంపెనీమీద విచారణ షురూ చేశారు.



ఉద్యోగుల్ని తీవ్ర వేధింపులకు గురి చేసిన ఈ కంపెనీకి చెందిన ఉద్యోగి ఒకరు మీడియా ఎదుట వచ్చారు. సదరు ఉద్యోగి సైతం దారుణ శిక్షకు గురైన వీడియోలో ఉన్న వారే కావటం గమనార్హం. తమ కంపెనీలో వేధింపులు లేవని.. టీవీలో టెలికాస్ట్ అయిన వీడియో కొన్ని నెలల క్రితం నాటిదని పేర్కొన్నారు. అప్పట్లో మేనేజర్ గా ఉన్న వ్యక్తి తమ చేత బలవంతంగా అలా చేసి షూట్ చేశారన్నారు.

ఈ విషయం యాజమాన్యం వరకు వెళ్లటంతో అతడ్ని తొలగించారని.. ఆ కోపంతో ఇప్పుడు అతడు ఈ వీడియోల్ని బయటపెట్టి.. కంపెనీని ఇబ్బందికి గురి చేస్తున్నట్లు తెలిపాడు. కార్మిక శాఖ అధికారుల ముందు కూడా సదరు ఉద్యోగి ఇదే వాంగ్మూలాన్ని ఇవ్వటం గమనార్హం.మరోవైపు.. ఈ సంస్థకు చెందిన మరికొందరు ఉద్యోగులు మాత్రం.. మార్కెటింగ్ ఉద్యోగులు తమ పని తీరు సరిగా చూపని కారణంగా ఈ తరహా శిక్షలు విధించిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. టార్గెట్లు సాధించక ఫెయిల్ అయిన వారికి ఇలాంటి శిక్షలు విధించినట్లుగా పేర్కొన్నారు. అయితే.. సంస్థ యాజమాన్యం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండిస్తోంది. ఈ ఉదంతంపై హైకోర్టు న్యాయవాది ఒకరు రాష్ట్ర మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేయగా.. ఈ అంశంపై కేసు నమోదు చేసింది. మొత్తంగా ఈ వ్యవహారం కేరళలో ఇప్పుడు సంచలనంగా మారింది.

# కాంగ్రెస్ మంత్రి శ్రీధర్ బాబుతో బీజేపీ ఎంపీ ఈటల భేటి



రెండు విరుద్ధ పార్టీలు.. రాజకీయంగా ప్రత్యర్థులు.. కానీ అధికారంలో ఉన్నవారు.. ఒకే జిల్లాకు చెందిన వారు.. ఈ ఉద్దండ నేతల భేటి సహజంగానే అనేక రకాల ఊహాగానాలకు దారితీస్తుంది. అయితే అభివృద్ధి గురించే ఈ కలయిక జరిగిందని పైకి చెబుతున్నా నేతలు మాత్రం వీరి భేటి వెనుక అంతకుమించి ఆలోచిస్తున్నారు. శ్రీధర్ బాబుతో ఈటల రాజేందర్ భేటి రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపింది.

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఈటల రాజేందర్ భేటీ కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు దృష్టికి నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా సమస్య, రోడ్ల దుస్థితి, చెరువులు మురికికూపాలుగా మారడం వంటి అంశాలను ఈటల రాజేందర్ తీసుకువెళ్లారు.అంతేకాకుండా 'హైడ్రా' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్ మెయిలర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రిని ఆయన అభ్యర్థించారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఈటల రాజేందర్ మంత్రికి వివరించారు. హైదరాబాద్ నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఏర్పాటు చేయాలని, బాలాజీనగర్‌కు మాత్రమే చెత్తను తరలిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని కూడా ఈటల రాజేందర్ మంత్రిని కోరారు. ఈ సమస్యలన్నింటిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో జరిగిన 'ఇండియా – లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్' రెండో ఎడిషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి శ్రీధర్ బాబు ప్రముఖంగా ప్రస్తావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధించడం ఒక రకంగా భారతదేశానికి మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలంగాణకు మరింత పెట్టుబడిని ఆకర్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# పాట పిచ్చి పీక్స్‌లో ఉందిగా.. టీవీ వాళ్లకు చుక్కలు చూపించిన మహిళ

హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్‌లో గల ఓ టెలివిజన్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మ్యూజిక్ ఛానెల్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఛానెల్ ప్రసారం చేస్తున్న మ్యూజిక్ లైవ్ కార్యక్రమానికి శనివారం ఓ యువతి ఫోన్ చేసింది. ప్రతిరోజు ఈ కార్యక్రమానికి ఫోన్ చేస్తూ ఒక ప్రత్యేకమైన పాటను ప్లే చేయమని కోరుతున్న ఆ యువతి, ఈసారి మరింత తీవ్రంగా స్పందించింది. తాను అడిగిన పాటను ప్రసారం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో టీవీ ఛానెల్ నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

వివరాల ప్రకారం, ఆ యువతి గత కొంతకాలంగా మ్యూజిక్ లైవ్ షోకు క్రమం తప్పకుండా ఫోన్ చేస్తూ ఒకే పాటను ప్లే చేయమని అభ్యర్థిస్తోంది. అయితే, శనివారం ఆమె చేసిన ఫోన్ కాల్‌లో తీవ్రమైన స్వరంతో మాట్లాడింది. "నేను రోజూ ఒక



పాట అడుగుతున్నాను. మీరు ఆ పాటను వేయకపోతే నేను తప్పకుండా ఆత్మహత్య చేసుకుంటాను" అంటూ బెదిరించింది. లైవ్ కార్యక్రమం జరుగుతుండగా ఇలాంటి బెదిరింపు రావడంతో ఒక్కసారిగా అక్కడున్న సిబ్బంది షాక్‌కు గురయ్యారు.ఇలాంటి పరిస్థితిని గతంలో ఎప్పుడూ ఎదుర్కొనని టీవీ ఛానెల్ నిర్వాహకులు వెంటనే అప్రమత్తమయ్యారు. భద్రతా దృష్ట్యా, ఆ యువతి మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, వారు తక్షణమే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

# యూఎస్ స్టూడెంట్ వీసా అప్లికేషన్ల తిరస్కరణ... తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువట




ఆసక్తికర నివేదిక ఒకటి బయటకు వచ్చింది. ఉన్నత విద్య కోసం అమెరికా కలలు కనే భారతీయ విద్యార్థులు ఎక్కువనే విషయం తెలిసిందే. ప్రతి ఏటా లక్షలాది మంది అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళుతుంటారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువ. అయితే.. తాజాగా బయటకు వచ్చిన నివేదిక చెబుతున్న కొత్త అంశం ఏమంటే.. గడిచిన కొంతకాలంగా విద్యార్థి వీసా (ఎఫ్ 1)లకు అమెరికా ప్రభుత్వం కత్తెర వేస్తోంది.కొత్తగా వచ్చే దరఖాస్తుల్ని రిజెక్టు చేస్తోంది. ఇలా తిరస్కరించే అప్లికేషన్లలో ఎక్కువ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన దరఖాస్తులుగా చెబుతున్నారు. గడిచిన రెండు దశాబ్దాల్లో ఈ స్థాయిలో వీసాల తిరస్కరణ ఎప్పుడూ చూడలేదని చెబుతున్నారు. అక్కడి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ లభించినా.. వీసాల్ని రిజెక్టు చేస్తుండటంతో విద్యార్థుల్లో టెన్షన్ పెరిగిపోతోంది.విద్యార్థులకు ఉన్నత విద్య కోసం జారీ చేసే ఎఫ్ 1 వీసా నాన్ ఇమిగ్రెంట్ అన్నది తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో పూర్తిస్థాయిలో విద్యను అభ్యసించేందుకు ఈ వీసాను అనుమతిస్తుంటారు. అమెరికాలో ప్రతి ఏటా రెండు సార్లు అడ్మిషన్ల కోసం వీసాలు జారీ చేస్తారు. అందులో ఆగస్టు – డిసెంబరు సెమిస్టర్ సమయంలో మన విద్యార్థులు ఎక్కువగా వెళుతుంటారు.దీనికి కారణం.. వారు చేస్తున్న కోర్సు ఫలితాలు రావటం.. మిగిలిన అంశాల్ని చూసుకోవటానికి ఈ సమయం బాగుంటుంది కాబట్టి.అయితే.. గత ఆర్థిక సంవత్సరంలో 41 శాతం వీసా అప్లికేషన్లను అమెరికా తిరస్కరించింది. దీనికి ఫలానా కారణమన్న విషయాన్ని వెల్లడించకపోవటం తెలిసిందే. అయితే.. ఇటీవల కాలంలో వచ్చిన మార్పు ఏమంటే.. గతంలో దరఖాస్తు చేసే విషయంలో చిన్న చిన్న పొరపాట్లు.. తప్పులను చూసిచూడనట్లుగా వదిలేసే వారని..ఇప్పుడు మాత్రం అందుకుభిన్నంగా చాలా జాగ్రత్తగా అప్లికేషన్లను చెక్ చేస్తున్నట్లుగా చెబుతున్నారు.ఇక.. ఈ వాదనకు బలం చేకూరే అధికారిక గణాంకాల్ని చూస్తే 2023– 24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్1 వీసాల కోసం అమెరికా విదేశాంగ శాఖకు 6.79 లక్షల అప్లికేషన్లు రాగా..

అందులో 2.79 లక్షల అప్లికేషన్లను రిజెక్టు చేశారు. అమెరికా వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురి కావటంతో విదేశాల్లో చదువుకోవాలని భావించే విద్యార్థులు యూకే.. జర్మనీ లాంటి దేశాల వైపు మొగ్గు చూపుతున్నట్లుగా కన్సల్టెన్సీ సంస్థలు చెబుతున్నాయి.


# భద్రాద్రి, వేములవాడలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం, హైదరాబాద్లో కన్నులపండుగగా శోభాయాత్ర



శ్రీరామనవమి వేడుకలను తెలుగు రాష్ట్రాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో కన్నులపండువగా జానకీ రాముల కళ్యాణం జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఘనంగా భద్రాద్రిలో సీతారాముల కళ్యాణ వేడుకలుభద్రాద్రిలో సీతారాముల కళ్యాణ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీఎస్ శాంతకుమారి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి జానకీరాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తుల సౌకర్యార్థం పలుచోట్ల ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, అన్న ప్రసాదం అందజేశారు.శ్రీ రామనవమి సందర్భంగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి తరువాత వేములవాడలో అత్యంత ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి ప్రారంభమైన శోభా యాత్రశ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి ఈరోజ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే శ్రీరామనవమి శోభాయాత్ర ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు . భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాగే ఈ శోభాయాత్ర కోఠి హనుమాన్ టేక్డీ వరకు కొనసాగుతుంది.శ్రీరామ నవమి సందర్భంగా మూడు యాత్రలుఆనంద్‌సింగ్ ఆధ్వర్యంలో ధూల్‌పేట మాగ్రా నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ నవమి పాల్కి యాత్రను మధ్యాహ్నం 12 గంటలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు . మరో వైపు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఒంటి గంటకు మరో శోభా యాత్ర ప్రారంభం అయ్యింది. ఈయాత్ర ధూల్‌పేట గంగాబౌలి నుంచి కోఠి హనుమాన్ టెక్డీ వరకు సాగుతుంది.మూడు యాత్రలు కలిసి శోభాయాత్రగాఈ మూడు యాత్రలు మంగళ్‌హాట్ ప్రధాన రోడ్డులోని అనిత టవర్ వద్ద కలుస్తాయి. ఈ నేపథ్యంలో శోభాయాత్ర సాగే ప్రాంతాల్లో వాహనాలను ఇతర ప్రాంతాల మీదుగా పోలీసులు దారి మళ్లిస్తున్నారు.శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఏటా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే శోభాయాత్ర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా కొనసాగుతుంది.

# కృష్ణా జిల్లాలో తీవ్రవిషాదం.. నదిలో స్నానానికి వెళ్లి ముగ్గురు బాలురు మృతి

శ్రీరామనవమి పండుగ నాడు ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్ళిన ముగ్గురు బాలురు తిరిగి రాని లోకాలకు వెళ్లారు. చనిపోయిన ముగ్గురు అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఈ విషాద ఘటనతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పండుగ సందర్భంగా ఈరోజు ఉదయం మత్తి వెంకట గోపి కిరణ్(15), ఎం. వీరబాబు(15), ఎం.వర్ధన్(16) కృష్ణా నదిలో స్నానానికి దిగి గల్లంతయ్యారు.స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ యువ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.అయితే కొంతసేపటికి ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ అనూహ్య ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుర కుటుంబ సభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. పండుగ పూట ఆనందంగా గడపాల్సిన చిన్నారుల ఇలా చనిపోవడం పట్ల దుఖంలో మునిగిపోయారు.



# సన్‌రైజర్స్ వర్సెస్ గుజరాత్.. ప్లేయింగ్ 11 అదిరిందిగా..



ఐపీఎల్ కప్పు పోటీలో ఉండాలంటే ఇకపై ఆడే ప్రతి మ్యాచ్‌లో నెగ్గాల్సిన పరిస్థితిలో ఉంది సన్‌రైజర్స్. ఇలాంటి తరుణంలో విన్నింగ్ మూమెంటమ్‌తో ఉన్న గుజరాత్ టైటాన్స్‌తో ఇవాళ పోరుకు సిద్ధమవుతోంది కమిన్స్ సేన. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు ఎలాంటి ప్లేయింగ్ 11తో బరిలోకి దిగుతున్నాయో ఇప్పుడు చూద్దాం..ఐపీఎల్ తాజా సీజన్‌ను గ్రాండ్ విక్టరీతో స్టార్ట్ చేసింది సన్‌రైజర్స్ హైదరాబాద్. మంచి విజయంతో అభిమానుల్లో ట్రోఫీపై ఆశలు రేపింది. ఈసారి 300 కొట్టేస్తామంటూ ఊరించింది. కానీ రెండో మ్యాచ్ నుంచే టీమ్ డీలాపడిపోయింది. వరుసగా హ్యాట్రిక్ ఓటములతో ఫ్యాన్స్ ఆశలు నీరుగారేలా చేసేసింది. 300 ముచ్చట దేవుడెరుగు.. ముందు గెలవండి అనే స్థితికి వచ్చేసింది ఎస్‌ఆర్‌హెచ్. ఇవాళ గుజరాత్ టైటాన్స్‌తో జరిగే పోరులో గనుక ఓడితే ప్లేఆఫ్స్ ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో సండే ఫైట్‌లో సన్‌రైజర్స్ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుంది.. ప్రత్యర్థి జీటీ తుదిజట్టు ఎలా ఉండనుందో కూడా చూద్దాం..

ఇద్దరిలో ఒక్కరికే చాన్స్‌వరుస ఓటములు ఎదురువతున్నా సన్‌రైజర్స్ టీమ్ మేనేజ్‌మెంట్ ప్లేయర్లపై భరోసా ఉంచుతోంది. లాస్ట్ మ్యాచ్‌లో ఆడిన టీమ్‌ను తిరిగి దింపుతోందని.. వాళ్లతోనే రచ్చ చేయాలని చూస్తోందని తెలుస్తోంది. అదే నిజమైతే.. హెడ్, అభిషేక్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తారు. ఇషాన్, నితీష్ రెడ్డి, క్లాసెన్ మిడిలార్డర్ బాధ్యతలు చూసుకుంటారు. కమిందు మెండిస్, అనికేత్ వర్మ ఫినిషింగ్ రోల్ తీసుకుంటారు. కెప్టెన్ కమిన్స్, హర్షల్, షమి, సిమర్జీత్ పేస్ రెస్పాన్సిబిలిటీస్ పంచుకుంటారు. స్పిన్నర్ రోల్ కమిందుదే. ఇంకో స్పిన్నర్ కావాలనుకుంటే సిమర్జీత్ బదులు జీషాన్‌ను తీసుకోవచ్చు.వాళ్ల మీదే భారంగుజ రాత్ టీమ్ కూడా ప్లేయింగ్ 11లో పెద్దగా మార్పులు చేయలని భావించడం లేదట. సాయి సుదర్శన్, గిల్ ఓపెనర్లుగా వస్తారు. బట్లర్ రూథర్ ఫోర్డ్, షారుక్ ఖాన్ మిడిలార్డర్ బాధ్యతలు తీసుకుంటారు. గిల్, సుదర్శన్, బట్లర్ మీదే టీమ్ గంపెడాశలు పెట్టుకుంది. ఇక, తెవాటియా, రషీద్ ఖాన్ ఫినిషర్లుగా వ్యవహరిస్తారు. సాయి కిషోర్ ప్రధాన స్పిన్నర్‌గా ఆడటం ఖాయం. ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, సిరాజ్ పేస్ బాధ్యలు పంచుకోవడం పక్కా.ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్, సిమర్జీత్ సింగ్/జీషన్ అన్సారీఇంపాక్ట్ ప్లేయర్: ఆడమ్ జంపాగుజరాత్ (అంచనా)సాయి సుదర్శన్, శుబ్‌మన్ గిల్ (సారథి), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), షెర్ఫేర్ రూథర్‌ఫోర్డ్, షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.

# నేను ఐపీఎల్ ఆడాలా, వద్దా అని నిర్ణయించేది నేను కాదు.. క్లారిటీ ఇచ్చిన ధోనీ



అంతర్జాతీయ క్రికెట్‌కు చాలా సులభంగానే వీడ్కోలు పలికేసిన ధోనీ ఐపీఎల్‌కు మాత్రం అంత త్వరగా దూరం కాలేకపోతున్నాడు. వయసు 43 దాటేసినా, ఆరోగ్యం సహకరించకపోయినా ఐపీఎల్ ఆడేందుకే మొగ్గు చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం మరోసారి ధోనీ రిటైర్మెంట్ గురించి వార్తలు పుట్టుకొచ్చాయి.ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్‌కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు పుట్టుకొస్తూనే ఉంటాయి. ధోనీ ఎన్నిసార్లు క్లారిటీ ఇచ్చినా ఆ వార్తలకు మాత్రం ఫుల్‌స్టాప్ ఉండదు. అంతర్జాతీయ క్రికెట్‌కు చాలా సులభంగానే వీడ్కోలు పలికేసిన ధోనీ ఐపీఎల్ (%ఖూూ% 2025)కు మాత్రం అంత త్వరగా దూరం కాలేకపోతున్నాడు. వయసు 43 దాటేసినా, ఆరోగ్యం సహకరించకపోయినా ఐపీఎల్ ఆడేందుకే మొగ్గు చూపుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం మరోసారి ధోనీ రిటైర్మెంట్ గురించి వార్తలు పుట్టుకొచ్చాయి.శనివారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. ధోనీకి అది చివరి మ్యాచ్ కావడంతోనే అతడి తల్లిదండ్రులు నేరుగా స్టేడియంకు వచ్చారని వార్తలు మొదలయ్యాయి. అయితే ధోనీ తన రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ధోనీ ఈ సీజన్ మొత్తం పూర్తయ్యే వరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని స్పష్టం చేశాడు.ినేను ఐపీఎల్ ఆడాలా, వద్దా అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. నాకు ఇప్పుడు 43 ఏళ్లు. జులై నెలలో 44వ సంవత్సరంలోకి అడుగు పెడతా. ఈ ఐపీఎల్ పూర్తిగా ఆడతా. వచ్చే ఐపీఎల్ గురించి నిర్ణయించుకునేందుకు నాకు 10 నెలల సమయం ఉంది. ఆ సీజన్ ప్రా రంభానికి ముందు నా శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. ఇక చాలు అనిపించే వరకు ఆడు తూనే ఉంటా. ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను అని ధోనీ స్పష్టం చేశాడు.

# కాటేరమ్మ కొడుకులకు ఒక్కటే దారి.. రణమా.. శరణమా



సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఈ ఐపీఎల్ సీజన్ మొదలవడానికి ముందు ప్రత్యర్థులంతా భయపడిన జట్టు. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటింగ్ లైనప్ చూసి అపోజిషన్ టీమ్స్ వణికిపోయాయి. మొత్తం కాటేరమ్మ కొడుకులను తలచుకొని భయంతో వెనకడుగు వేశాయి. కానీ ఒక్కో మ్యాచ్ జరిగే కొద్దీ ఆ ఫియర్ పోతోంది. హ్యాట్రిక్ ఓటములతో రేసులో వెనుకబడింది కమిన్స్ సేన. కమ్‌బ్యాక్ కోసం అటు ప్లేయర్లతో పాటు ఇటు అభిమానులూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఇవాళ గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌ను వాడుకోవాలని భావిస్తున్నారు. అయితే సన్‌రైజర్స్ ఫేట్ మారాలంటే ఒకే దారి ఉంది. అది రణమా.. శరణమా.. అనేది డిసైడ్ చేస్తుంది. ఆ రూట్ ఏంటనేది ఇప్పుడు చూద్దాం..వాళ్ల చేతుల్లోనే..బ్యాటింగ్ రాక్షసులతో నిండిన సన్‌రైజర్స్‌కు బౌలింగ్ పెద్ద హెడెక్‌గా మారింది. బ్యాటర్లలో ఇద్దరు, ముగ్గురైనా క్లిక్ అవుతున్నారు. కానీ బౌలింగ్ యూనిట్‌లో ఒక్కరూ రాణించడం లేదు. కెప్టెన్ కమిన్స్ దగ్గర నుంచి షమి, సిమర్జీత్, హర్షల్ పటేల్ వరకు అంతా దారుణంగా విఫలమవుతున్నారు. అవసరమైనప్పుడు బ్రేక్‌త్రూలు అందించలేకపోతున్నారు. ధారాళంగా పరుగులు ఇచ్చుకుంటున్నారు. బౌలింగ్‌లో భారీగా రన్స్ లీక్ చేయడం వల్ల బ్యాటర్ల మీద ఒత్తిడి పెరుగుతోంది. కాబట్టి బౌలర్లు మారాల్సిందే. ఎఫెక్టివ్‌గా బౌలింగ్ చేయాల్సిందేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి బంతిని, ప్రతి పరుగును కీలకంగా తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి. అపోజిషన్ బ్యాటర్లకు తగ్గట్లు స్కెచ్‌లు వేసుకొని పని పట్టాలని.. అప్పుడే టీమ్ విజయాల బాట పడుతుందని ఎక్స్‌పర్ట్స్ సజెషన్స్ ఇస్తున్నారు. బౌలింగ్ మెరుగుపడితే బ్యాటర్లు మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తారని.. కాబట్టి శరణం వరకు పరిస్థితి రావొద్దంటే, బౌలర్లు భీకరంగా యుద్ధం చేయాల్సిందేనని చెబుతున్నారు.

# పేస్ పిచ్చోడు వస్తున్నాడు.. బ్యాటర్లూ బ్యాగులు సర్దుకోండి

ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రయాణం సాఫీగా సాగడం లేదు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ వంటి స్టార్లతో నిండిన జట్టుకు ఈ సీజన్‌లో సరైన స్టార్ట్ దొరకలేదు. ఇప్పటిదాకా ఆడిన 4 మ్యాచుల్లో కేవలం ఒకే విజయం సాధించింది పాండ్యా సేన. కోల్‌కతా నైట్ రైడర్స్ మీద నెగ్గిన ఎంఐ.. తర్వాతి మ్యాచ్‌లో లక్నో చేతుల్లో ఓడింది. ఆర్సీబీతో మండే ఫైట్‌లో తలపడేందుకు సిద్ధమవుతోంది ముంబై. పడుతూ లేస్తూ పోతున్న ఆ టీమ్‌లో జోష్ నింపేందుకు పేస్ పిచ్చోడు వచ్చేస్తున్నాడు. అతడు గనుక చెలరేగితే బ్యాటర్లు తమ బ్యాగులు సర్దుకోవాల్సిందే. మరి.. ఎవరా స్పీడ్‌స్టర్ అనేది ఇప్పుడు చూద్దాం..ఆ మ్యాచ్‌తో బరిలోకి..ముంబై ఇండియన్స్ ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా వచ్చేశాడు. ఐపీఎల్–2025లో తొలి మ్యాచ్ ఆడేందుకు పేసుగుర్రం రెడీ అవుతున్నాడు. ఎంఐ ఫ్రాంచైజీ ఓ పోస్ట్ ద్వారా బుమ్రా రాక గురించి తెలిపింది. బ్యాట్లతో తయారు చేసిన కుర్చీపై బుమ్రా కూర్చున్న ఫొటోను పోస్ట్ చేసింది. అతడ్ని రారాజుగా చూపిస్తూ.. గర్జించడానికి సింహం సిద్ధమవుతోందంటూ ఆ పోస్ట్‌కు క్యాప్షన్ రాసుకొచ్చింది. కాగా, వెన్ను గాయంతో కొన్నాళ్లుగా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఉంటూ కోలుకున్నాడు బుమ్రా. ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవడంతో తాజాగా ముంబై శిబిరంలో జాయిన్ అయ్యాడతను. ఆర్సీబీతో ఏప్రిల్ 7వ తేదీన జరిగే మ్యాచ్‌లో అతడు ఆడనున్నాడని తెలుస్తోంది. బుమ్రా తుదిజట్టులోకి వస్తే ఎవర్ని బెంచ్ మీద కూర్చోబెడతారో చూడాలి.



# రోహిత్‌తో అనుబంధం.. మనసు విప్పి మాట్లాడిన విరాట్ కోహ్లీ



విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ భారత క్రికెట్‌లో దిగ్గజాలు. దాదాపు ఒకేసారి కెరీర్ ప్రారంభించిన వీరిద్దరూ ఎన్నో ఏళ్లుగా టీమిండియాకు కీలక ఆటగాళ్లుగా నిలబ డుతున్నారు. ఎన్నో టోర్నీలు గెలిపించారు. వీరిద్దరూ మంచి స్నేహితులని ఒకసారి, వీరిద్దరి మధ్య విభేదాలున్నాయని మరోసారి వార్తలు వస్తుంటాయి. ఇటీవలి కాలంలో వీరిద్దరూ కలిసి టీ–20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలను భారత్‌కు అందించారు. ఆ సమయంలో వీరి మధ్య స్నేహం గురించి ఎన్నో వార్తలు వచ్చాయి.ఐపీఎల్ భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఈ స్టార్ ఆటగాళ్లిద్దరూ ఐపీఎల్‌లో వేర్వేరు జట్లకు పాత్రినిధ్యం వహిస్తున్నారు. సోమవారం ముంబైతో జరగబోయే మ్యాచ్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ మీడియా ముందుకు వచ్చాడు. రోహిత్‌తో అనుబంధం గురించి మీడియా అడిగిన ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పాడు. ఎన్నో ఏళ్లుగా ఒక వ్యక్తికి కలిసి సాగుతున్నప్పుడు ఇద్దరి మధ్య అంతా సహజంగానే ఉంటుందని తాను భావిస్తున్నాని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. గేమ్ గురించి మేం ఎంతో చర్చించుకుంటాం. ఒకరి నుంచి మరొకరు నేర్చుకుంటాం. కెరీర్ ఆరంభంలో ఇద్దరికీ ఒకే రకమైన సందేహాలు, ప్రశ్నలు ఉండేవి. మా కెరీర్లో ఎన్నో జరిగాయి. కెప్టెన్సీ విషయంలో ఇద్దరం కలిసి పని చేశాం. ఒకరిని మరొకరం నమ్మాం. ఆలోచనలు పంచుకున్నాం. కలిసి ఆడడాన్ని ఎంతగానో ఎంజాయ్ చేశాం. ఆ జ్ఞాపకాలను నేను ఎప్పటికీ మర్చిపోలేను లిఅని కోహ్లీ తెలిపాడు.

# ఈ వారం మార్కెట్లు దబిడి దిబిడేనా




భారత స్టాక్ మార్కెట్లు రేపటి వారం అత్యంత ఒడిదుడుకులతో ఉండే అవకాశం కనిపిస్తోంది.

అమెరికా తెచ్చిన పూర్తి స్థాయి వాణిజ్య యుద్ధం.. ప్రపంచ వాణిజ్యాన్ని, తద్వారా ఆయా దేశాల ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తుందని, దీనికి తోడు అమెరికా ఆర్థిక మాంద్య భయాలతో పెట్టుబడిదారులు భయపడుతున్నారని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే, వచ్చే వారం వడ్డీ రేటు నిర్ణయం వెలువడుతుండటం, ఈ వారంలో భారతదేశ పారిశ్రామిక, ఉత్పత్తి డేటా కూడా విడుదల కానుంది. అటు, అమెరికా ద్రవ్యోల్బణ డేటా వస్తుండటం వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిర పోకడలను ఎదుర్కోవచ్చని ట్రేడ్ పండితులు లెక్కలు కడుతున్నారు. అమెరికా సుంకాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణంపై విస్తృత ప్రభావాలను పెట్టుబడిదారులు అంచనా వేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు.మరోవైపు, చైనా యొక్క మార్చి నెల కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా గురువారం విడుదల కానుంది. యూకే డేటా శుక్రవారం విడుదల కానుంది. ఇక, ఏప్రిల్ 10న ఫలితాలతో ఇన్ కం సీజన్ ప్రారంభమవుతుంది. ఈ వారం అమెరికా, భారతదేశం నుండి వెలువడే మార్చి డేటాపై కూడా పెట్టుబడిదారులు దృష్టి సారిస్తారని చెబుతున్నారు.దీనికి తోడు ఈ వారం విదేశీ పెట్టుబడిదారుల వాణిజ్య కార్యకలాపాలు, రూపాయి–డాలర్ ధోరణి, క్రూడ్ ఆయిల్ ధరలను మార్కెట్లు ఆసక్తిగా పరిశీలిస్తాయని నిపుణులు తెలిపారు.

ఈక్విటీ బెంచ్ మార్కులు శుక్రవారం సర్వత్రా అమ్మకాల కారణంగా క్షీణించిన సంగతి తెలిసిందే. ఇక, వచ్చే వారం భారత మార్కెట్లు 4రోజులే పనిచేస్తాయి. ఈక్విటీ మార్కెట్లు గురువారం "శ్రీ మహావీర్ జయంతి" పండుగ సందర్భంగా సెలవు.

# సండే డబుల్ ధమాకా ఎందుకు లేదు.. ఈ రోజు ఒక్క మ్యాచ్ మాత్రమే ఉందేంటి

ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు, అంచనాలకు అందని విధంగా సాగే టీ–20 ఫార్మాట్ క్రికెట్ ఫ్యాన్స్‌కు మంచి కిక్ ఇస్తోంది. ఈ కిక్‌ను వీకెండ్‌లో మరింత పెంచేందుకు ఐపీఎల్ నిర్వాహకులు శని, ఆదివారాల్లో రెండేసి మ్యాచ్‌లను ఏర్పాటు చేస్తుంటారు.

ప్రస్తుతం ఐపీఎల్ ఫీవర్ దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు, అంచనాలకు అందని విధంగా సాగే టీ–20 ఫార్మాట్ క్రికెట్ ఫ్యాన్స్‌కు మంచి కిక్ ఇస్తోంది. ఈ కిక్‌ను వీకెండ్‌లో మరింత పెంచేందుకు ఐపీఎల్ నిర్వాహకులు శని, ఆదివారాల్లో రెండేసి మ్యాచ్‌లను ఏర్పాటు చేస్తుంటారు. శనివారం రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి.



# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. రోజు రోజుకు తగ్గుతున్న బంగారం ధరలు

బంగారం అంటే ఇష్టపడని ఆడవాళ్లు ఎవరుంటారు చెప్పండి. ఎన్ని లక్షలు పెట్టి బంగారం కొన్నా కూడా.. ‘ ఒకటి తక్కువైంది’ అని అంటారే కానీ, ఇక చాలు అని ఎవ్వరూ అనరు. అందుకే దేశంలో బంగారానికి డిమాండ్ పీక్స్‌లో ఉంటోంది. గత ఆరు నెలల్లో బంగారం ధర దాదాపు 15 వేల రూపాయల వరకు పెరిగింది. పసిడి ప్రియులకు ఊహించని షాక్ ఇచ్చింది. 63 వేల నుంచి 90 వేల దగ్గరకు వచ్చింది. బంగారం కొనాలంటేనే భయపడేలా చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. మొన్నటి నుంచి తగ్గుతూ వస్తున్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర భారీగా తగ్గింది.22 క్యారెట్ల బంగారం.. గ్రాము ధర నిన్న 8,310 రూపాయలు ఉండగా.. పది గ్రాముల ధర 83100 రూపాయలు ఉండింది. ఇక, 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. గ్రాము 9,066 రూపాయలు ఉండగా.. పది గ్రాముల ధర 90,660 ఉండింది. ఇక్కడ గుడ్ న్యూస్ ఏంటంటే.. నిన్నటికంటే ఈ రోజు బంగారం ధరలు పెరగలేదు.. తగ్గలేదు. నిన్నటి లాగే 22 గ్రాముల బంగారం ధర .. గ్రాము 8,310 రూపాయలు ఉంది. 24 క్యారెట్ల బంగారం కూడా గ్రాము 9,066 రూపాయలు గానే ఉంది.ఇక, సిల్వర్ విషయానికి వస్తే.. గ్రాము సిల్వర్ ధర 103 రూపాయలు ఉంది. కేజీ సిల్వర్ ధర 1,03,000 రూపాయలు ఉంది. సిల్వర్ కూడా ఏప్రిల్ 4వ తేదీతో పోల్చుకుంటే నిన్న, ఈ రోజు ధరలు బాగా తగ్గాయి. మొన్న పది గ్రాముల వెండి ధర 1,080 రూపాయలు ఉండింది. ఈ రోజు ధర చూస్తే.. 10 గ్రాములు 1,030 రూపాయలు ఉంది. బంగారం కానీ, సిల్వర్ కానీ కొనాలనుకునే వారు ఇప్పుడే కొనేస్తే చాలా మంచిది. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.



# తారక్ తో డాన్స్.. హృతిక్ అంత మాట అన్నాడేంటి..

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ టాలీవుడ్ స్టార్ తారక్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఇష్టమైన కోస్టార్ ఎన్టీఆర్ అని అన్నారు. వీరిద్దరి కాంబోలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న చిత్రం 'వార్ 2'. యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో హృతిక్ ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయింది.త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ అన్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు బాలీవుడ్ చెబుతోంది.





## నిర్మాత మాటల్ని తప్పుపడుతున్న నెటిజన్స్



బాలీవుడ్‌లో కథానాయిక శ్రద్ధాకపూర్ ఇటీవల 'స్త్రీ 2'తో హిట్ అందుకున్నారు. ఈ సినిమాలో ఆమెను కథానాయికగా ఎంచుకోవడంపై దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. 'స్త్రీ' సినిమా ప్లాన్ చేశాక కథానాయికగా ఎవరిని తీసుకుంటే బాగుంటుందా? అని మేము ఎంతగానో ఆలోచించాం. అలాంటి సమయంలో శ్రద్ధా కపూర్ పేరును ప్రతిపాదించారు నిర్మాత దినేశ్ విజయ్. కాబట్టి ఆ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. ఆ పాత్ర కోసం ఆమెను ఎంచుకోవడానికి గల కారణాన్ని కూడా నాతో చెప్పారు.ఓసారి శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. చాలా సేపు సరదాగా మాట్లాడుకున్నారట. ఆమె అచ్చం దెయ్యంలా నవ్వుతుందని.. అందువల్ల ఈ పాత్రకు తను అయితే పూర్తి న్యాయం చేయగలదని ఆయన నాతో చెప్పారు" అని అమర్ కౌశిక్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత తీరును శ్రద్ధా కపూర్ అభిమానులు తప్పుపడుతున్నారు. ఆమెను హీరోయిన్‌గా పెట్టి మీరు డబ్బులు సంపాదించుకుని ఈ విధంగా చేస్తున్నారు.

## రామ్ చరణ్ "పెద్ది"కి కౌంటరిచ్చిన అల్లు అర్జున్..ఇది సార్ అల్లు బ్రాండ్

గత కొద్ది కాలంగా మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీల మధ్య కోల్డ్ వార్ సాగుతున్న సంగతి తెలిసిందే. పైకి అంతా బాగానే కనిపించినప్పటికీ లోలోపల మాత్రం అంతర్యుద్ధం సాగుతోంది. తెలియకుండానే ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ నటించిన 'పుష్ప-2' సినిమాను మెగా హీరోల ఫ్యాన్స్ టార్గెట్ చేశారు. ఈ సినిమా ఎలా హిట్ అవుతుందో చూస్తామంటూ మెగా అభిమానులు సవాల్ విసురుతున్నారు. వారికి ధీటుగానే అల్లు అర్జున్ అభిమానులు కౌంటరిచ్చారు.అదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే బాక్సాఫీస్ వద్ద 'గేమ్ ఛేంజర్'సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇంకా చెప్పాలంటే రామ్ చరణ్ కెరీర్‌లోనే 'గేమ్ ఛేంజర్' సినిమా డిజాస్టర్‌గా నిలిచింది.
దీంతో మెగా అభిమానులపై అల్లు అభిమానులు పైచేయి సాధించినట్టు అయింది.
ఈక్రమంలోనే రామ్ చరణ్ తాజాగా నటిస్తోన్న చిత్రం "పెద్ది".ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్నఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ షాట్ పేరిట గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.టీజర్ మొత్తం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది.



దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. చేస్తున్నారు.

# బెటర్ అవుట్‌పుట్ కోసం అవన్నీ సహజంగా జరుగుతాయి

సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందించిన చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. ఇందులో హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డేను అనుకున్నట్లు వస్తోన్న వార్తలపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ జొన్నలగడ్డ స్పందించారు. ఆ వార్తలో నిజం లేదని స్పష్టం చేశారు. పూజాహెగ్డేను తీసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేదని చెప్పారు. తొలుత వైష్ణవి చైతన్య పేరేనని చెప్పారు. అంతే కాదు మరో విషయం గురించి కూడా క్లారిటీ ఇచ్చారు సిద్ధూ. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, సిద్ధూల మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయన్న వార్తలపై కూడా మాట్లాడారు. సినిమాల విషయంలో అలాంటివి సహజం అన్నారు."మా ఇద్దరి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన మాట వాస్తవమే. మేము సినిమా కోసమే కొట్టుకున్నాం. తీవ్రంగా చర్చించుకున్నాం. సినిమా అన్నాక ఇలాంటివి సహజం. అంతేకానీ, మేము ఏమాత్రం వ్యక్తిగత కారణాల వల్ల తిట్టుకోలేదు. సోషల్‌మీడియాలో పెట్టే ఒక చిన్న పోస్ట్ విషయంలోనే స్నేహితులు మ?ధ్య అభిప్రాయ బేధాలు వస్తుంటాయి. అలాంటిది రెండున్నర గంటల సినిమా చేస్తున్నప్పుడు ఇలాంటివి ఉండటంలో తప్పు



లేదు" అని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. అనంతరం ఆయన 'టిలు స్క్వేర్' గురించి మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే, ఆ సమయానికి నాకు 'టిలు స్క్వేర్' చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. ఎందుకంటే, 'డీజే టిల్లు' చేయడానికి నా వద్ద ఒక కథ ఉంది. ఆ ధైర్యంతోనే సినిమా చేశా. కానీ సీక్వెల్‌కు వచ్చేసరికి నా వద్ద కథ లేదు. కరోనా కారణంగా పార్ట్ 1కు రావాల్సిన గుర్తింపు ఒకింత తగ్గిందనే భావన మాత్రం మా టీమ్‌లో ఉండిపోయింది.

కాబట్టి, మరోసారి ఇదే తరహా కథ చేసి ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుందామని నిర్ణయించుకుని సుమారు రెండేళ్లపాటు కష్టపడి సీక్వెల్ చేశాం. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డబ్బులు బాగానే కలెక్ట్ చేసింది. డబ్బు కోసమే సినిమాలు చేయాలనుకుంటే టిల్లు తర్వాత నాకు ఎన్నో ఆఫర్స్ వచ్చాయి. వాటికి అంగీకారం తెలిపితే నాకు పెద్ద మొత్తంలో డబ్బు అందేది. కానీ, నా ఫోకస్ మొత్తం ఇండస్ట్రీలో ఎక్కువ కాలం కొనసాగాలనే దానిపైనే ఉంది. అందుకే రెండేళ్లు శ్రమించి సినిమా చేశాం" అని అన్నారు.

# ఎప్పటికైనా అలాంటి పాత్ర చేయాలంటున్న తెలుగు హీరోయిన్ 'వైష్ణవి చైతన్య'..

వైష్ణవి చైతన్య.. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత వెబ్ సిరీస్ లతో పాపులర్ అయింది. షార్ట్ ఫిలిమ్స్ సమయంలోనే తన నటనకి, అందానికి అంతా ఫిదా అయ్యారు. సిరీస్ లు చేస్తున్న సమయంలోనే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అవకాశాలు రావడం తో సినిమాల్లో నటించడం మొదలుపెట్టింది. అల్లు అర్జున్, నాని, అజిత్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో వైష్ణవి చైతన్య నటించి మెప్పించింది. ఇక సాయి రాజేష్ దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా వచ్చిన 'బేబీ' సినిమాలో హీరోయిన్ గా నటించి ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది ఈ తెలుగు అమ్మాయి.మొదటి సినిమాలోనే ఇంటిమేట్ సీన్ లో సైతం నటించి యువతను మెప్పించింది. ఆమె నటనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ప్రశంసలు కురిపించారు. ఆ సమయంలోనే తెలుగమ్మాయిలను ఇండస్ట్రీకి రావాలని తెలిపారు. ప్రస్తుతం 'బొమ్మరిల్లు' భాస్కర్, సిద్ధూ జొన్నలగడ్డ కాంబినేషన్లో రాబోతున్న 'జాక్' మూవీలో నటిస్తుంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తెలుగు అమ్మాయిలు చిత్ర





పరిశ్రమలోకి రావడం గురించి వైష్ణవి చైతన్య చేసిన కామెంట్స్ సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావు అనే ప్రచారం ఎందుకు వచ్చిందో తెలియదన్నారు. కానీ ఈ ప్రచారం వల్లే చాలామంది అమ్మాయిలు ఇండస్ట్రీకి రావడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నమే చేయకుండా అవకాశాలు రావడం లేదంటే అది ఎంతవరకు కరెక్ట్.. ఓపికతో ప్రయత్నిస్తేనే కదా అవకాశాలు వస్తాయో లేదో తెలిసేదని చెప్పుకొచ్చారు. అందుకు ఉదాహరణ తానే అని కొత్తగా వచ్చే వారికి ఇచ్చే సలహా కూడా ఒకటే అని.. అవకాశాలు రావు అని భయపడే బదులు గట్టిగా ప్రయత్నిస్తే, అవే అవకాశాలు మీ ఇంటి తలుపు తడతాయి అంటూ వెల్లడించారు.అలాంటి పాత్ర చేయాలని ఉంది..ఇంకా లానే మాట్లాడుతూ అలియా భట్ నటించిన గంగూభాయి కతియావాడి సినిమా తనకు చాలా ఇష్టం అని వెల్లడించింది. అలియా భట్ నటనకు ఫిదా అయిపోయానని.. ఆ పాత్రకు ఆమె ప్రాణం పోసిందని తెలిపింది. భవిష్యత్తులో తనకు కూడా అలాంటి పాత్రలు చేయాలని ఎంతో ఆశగా ఉందన్నారు.మరోవైపు కొద్ది రోజుల క్రితం ఎస్‌కేఎన్ మాట్లాడుతూ.. తెలుగులో తెలుగు వచ్చిన అమ్మాయిల కంటే తెలుగు రాని అమ్మాయిల్నే ఎక్కువగా ప్రేమిస్తుంటారు.. తెలుగమ్మాయిల్ని ఎంకరేజ్ చేస్తే ఏం జరుగుద్దో మాకు తెలిసి వచ్చింది. అందుకే ఇకపై తెలుగు రాని అమ్మాయిల్నే సపోర్ట్ చేయాలని నేను, సాయి రాజేష్ ఫిక్స్ అయ్యాం అంటూ ఎస్‌కేఎన్ వ్యాఖ్యానించారు.



## శ్రీలీలను లాక్కుపోయాడు.. ఇదొక చేదు అనుభవం

గ్లామర్ డాల్ శ్రీలీల చేదు అనుభవం ఎదురైంది. షూటింగ్ పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో కొంతమంది ఆకతాయిలు అత్యుత్సాహం కనబరిచారు. ఆమె చేయి పట్టు కుని బలవంతంగా లాగారు. దీనికి సంబం ధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తెలుగులో వరుస చిత్రాల్లో నటిస్తున్న ఆమె బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైన విష యం తెలిసిందే. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ప్రేమ కథా చిత్రంలో శ్రీ లీల నటిస్తున్నారు.

# మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటీ ఇలా ఉంది




మేకప్ అంటే ముఖం మీద అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తుల సముదాయం. ఇది ప్రతి ఒక్కరి అభిరుచి మరియు అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. కొంతమందికి లైట్ మేకప్ నచ్చగా, మరికొందరికి హెవీ మేకప్ నచ్చుతుంది.హీరోయిన్ల మేకప్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మేకప్ లేకుండా హీరోయిన్లు బయటకు రారు. కొంతమంది హీరోయిన్లు మేకప్ లేకుండా బయటకు వస్తే గుర్తించడం కాస్తా కష్టమే.సరిగ్గా ఇప్పుడు ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది. తాజాగా ఓ హీరోయిన్ మేకప్ లేకుండా బయటకు రావడంతో అభిమానులు ఆమెను గుర్తించడం కాస్తా కష్టతరం అయింది. ఆ హీరోయిర్ మరెవరో కాదు..అనన్య పాండే. బాలీవుడ్ యంగ్ హీరోయిన్స్ లిస్ట్‌లో అనన్య పాండే కూడా ఒకరు. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే కూతురుగా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండే , అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. జీరో సైజ్ బ్యూటీ పేరుతో అనన్య పాండే ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది.తాజాగా ఈ బ్యూటీ మేకప్ లేని ఫొటోలు కొన్ని వైరల్ అవుతున్నాయి. అనన్య పాండే జిమ్ క్యాజువల్ దుస్తుల్లో, మేకప్ లేకుండా కనిపించి అభిమానులకు షాకిచ్చింది. అనన్య పాండే మేకప్ లేని లుక్ చూసి చాలామంది ట్రోల్ చేస్తున్నారు. అసలు గుర్తుపట్టలేకపోతున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.అనన్య పాండే డార్క్ సర్కిల్స్ చూసి చాలామంది నెటిజన్లు ఆశ్చర్యపోయారు. మేకప్ లేకపోతే ఈ గుర్తుపట్టడం కాస్తా కష్టమే అంటూ కొందరు కామెంట్ చేస్తుండగా, మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటీ ఇలా ఉందంటూ మరికొందరు రియాక్ట్ అవుతున్నారు.ఇక అనన్య పాండే కెరీర్ విషయానికి వస్తే.. "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" సినిమా అనన్య పాండే కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమా తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారింది అమ్మడు. తెలుగులోనటించింది.

# రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ..




శ్రీరామనవమి సందర్భంగా చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి 'రామం' అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ హీరో క థా నా య క ు డి గా నటిస్తున్నారు. ధర్మ సంస్థాపనకు యుద్ధం చేసిన రాముడి అడుగు జాడల్లో నడుస్తూ .. ఆయన చూపిన బాట ప్రపంచానికి ఆదర్శం అని చాటి చెప్పే వీరుడుకి సంబంధించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రానటువంటి ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో రూపొందుతోన్న సినిమా ఇది. టాలీవుడ్ లో పలువురి దర్శకుల దగ్గర పని చేసిన లోకమాన్యని ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ విలువలతో పాన్ ఇండియా మూవీగా 'రామం' సినిమాను రూపొందిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా 'రామం'చేశారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656